నవతెలంగాణ 1
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం మార్చి 28, 2025

'దావు రమేష్‌కు పీఆర్‌టీయూ పరామర్శ'

నవతెలంగాణ-పర్వతగిరి



పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర నాయకులు దావు రమేష్‌పటేల్ తండ్రి దావు (బొంబాయి) ఆగయ్య ఇటీవల మృతి చెందగా గురువారం పిఆర్‌టియు తెలంగాణ భూపాల్‌పల్లి జిల్లా అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన రమేష్ పటేల్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆగయ్య పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ మాట్లాడుతూ ఆగయ్య ఆర్‌ఎస్‌ఎస్ జన సంఘం క్రియాశీలక సభ్యులుగా వ్యవహరించి ఎన్నో ఉద్యమాలు చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దావు ఈశ్వర్, పరమేశ్వర్, శశాంక్, బాణాల రామ్ చరణ్-సుష్మతో పాటు భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కురుమ పున్నంచందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 'కొడిదెల'

నవతెలంగాణ-నర్సంపేట



నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొడిదెల సంజయ్‌కుమార్ ఎన్నికైయ్యారు. గురువారం కోర్టు గురు వారం కోర్టు ఆవరణంలో బార్ అసోసి యేషన్ ఎన్నిక నిర్వహించారు. బార్‌లో 39మందికి గాను 35మంది సభ్యులు ఈ ఎన్నికల్లో పాల్గొనగా ఎన్నికల అధికారిగా కొమ్ము రమేష్ యాదవ్, పుట్టపాక రవి వ్యవ హరించారు. ఉపా ధ్యక్షులుగా కొంగర రాజు, ప్రధాన కార్యదర్శిగా మోటురి రవి, సహాయ కార్యదర్శి కాంసాని అశోక్, కోశాధికారి దాస్యం రంగనాథస్వామి, ఈసీ సభ్యులుగా బొడ్డుపెల్లి అజయ్, లావుడ్య తిరుమాల్ చౌహాన్, ఎం ప్రభాకర్, ఎంఎం కృష్ణ ఎన్నికైయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

ఏనుమాముల మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా నాలుగు రోజులు సెలవులు ఉన్నట్లు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి గుగులోతు రెడ్డి తెలిపారు. ఈనెల 29న అమావాస్య, 30న ఉగాది పండగ, వారాంతపు సెలవు 31న రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు, ఏప్రిల్ 1న రంజాన్ పండుగ మరసటి రోజు ప్రభుత్వ సెలవు కారణంగా వరుసగా నాలుగు రోజులపాటు సెలవులు ఉంటాయని అన్నారు. కాబట్టి రైతు సోదరులు సెలవు దినాలలో తమ పంట ఉత్పత్తులను మార్కెట్ కు తరలించి ఇబ్బందులు పడవద్దు అన్నారు. ఏప్రిల్ 2న (బుధవారం) నుండి మార్కెట్లో క్రయవిక్రయాలు తిరిగి పునః ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు.

జర్నలిస్టులకు రాయితీ కల్పించి ఆదుకోవాలి

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

నవతెలంగాణ-వరంగల్

రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల్లో చాలా వరకు తక్కువ, మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని, తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు. ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు. రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50శాతం రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు, వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50శాతం రాయితీ కల్పించడమనేది సమంజసం,సముచితమని ఎంపీ రవిచంద్ర అన్నారు.





పాస్టర్ ప్రవీణ్ హంతకులను శిక్షించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రిలో పాస్టర్ పగడాల ప్రవీణ్‌ను దారుణంగా హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని గ్రేటర్ వరంగల్ క్రిస్టియన్ ఫెలోషిప్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం 19వ డివిజన్ పరిధిలోని లక్ష్మీపురం బేతేస్త బాప్టిస్ట్ చర్చిలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాజమండ్రి హైవే సమీపంలో మతోన్మాద దుండగులు పాస్టర్ ప్రవీణ్‌ను కాపు కాచి దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న పాస్టర్లకు సంఘాలకు రక్షణ కల్పించి ఇకముందు ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ క్రిస్టియన్ ఫెలోషిప్ ప్రతినిధులు గంధం అరుణ్ జేమ్స్, డాక్టర్ ఏలియా, పోలేపాక సీతయ్య మడిపల్లి లెవి, డాక్టర్ ఎమ్మెస్ రాజు, సందెల లాజర్, కొమ్ము రాజు, పోలేపాక ప్రసాద్, వస్కుల వివేక్, కిన్నెర రవి, తదితరులు పాల్గొన్నారు.



మాదిగలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

మాదిగ ఐక్య సంక్షేమ సంఘం (మాస్) రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు

నవతెలంగాణ-వర్ధన్నపేట

మంత్రివర్గ విస్తరణకు హైకమాండ్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో మంత్రివర్గంలో మాదిగలకు స్థానం కల్పించాలని మాదిగ ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జన్ను నర్సయ్య కోరారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హై కమాండ్ అనుమతి ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన మాదిగ కులానికి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజకీయ పోరాట సమితి రాష్ట్ర పోలిటి బ్యూరో సభ్యుడు ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ, ఏమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు మరుపట్ల అంజయ్య,తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ తాటికాయాల వివేకానంద,జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్,నాయకులు మరుపట్ల అనిల్ లు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- రాష్ట్ర అధ్యక్షుడు గన్నారపు రమేష్

నవతెలంగాణ కాశిబుగ్గ

భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు గన్నారపు రమేష్ పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న పార్లమెంట్ వద్ద జరుగుతున్న ధర్నాకు వరంగల్ కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలకు చెందిన కార్మికులు గురువారం వరంగల్ రైల్వేస్టేషన్ నుండి బయలు దేరారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు గన్నారపు రమేష్ మాట్లాడుతూ తొలిపొద్దుతో పోటీపడి పచ్చని మెతుకులతో సద్ది కట్టుకొని అడ్డమీదికి వచ్చి పని కోసం ఎదురుచూసే భవన నిర్మాణ కార్మికుడు ప్రతిరోజు యంత్రంలాగా పని చేస్తూనే ఉండాలని పని లేనియెడల పస్తులతో కాలం వెళ్లదీసే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.60ఏండ్లు దాటిన కార్మికులకు నెలకు రూ.3వేల పెన్షన్ ఇవ్వాలని, వలస కార్మికులకు దేశంలో ఎక్కడైనా సంక్షేమ బోర్డు వర్తించేలా గుర్తింపు కార్డులు ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పిట్టల సమ్మయ్య కడారి రాములు, రాంబాబు, రాజు, రాజయ్య, పోచమ్మ, సౌందర్య, సంకీర్తన తదితరులున్నారు.

'దేవాదుల' మూడోదశతో పంటల సంరక్షణ





'గ్రేటర్ వరంగల్'కు తాగునీటి ఎద్దడి లేనట్టే..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

దేవాదుల మూడో దశ మూడో ప్యాకేజీలోని దేవన్నపేట పంప్‌హౌజ్‌లో మోటర్ రన్ అయి ధర్మసాగర్ రిజర్వాయర్‌కు రోజుకు 584 క్యూసెక్కుల గోదావరి జలాలు చేరడంతో ఉమ్మడి వరంగల్ జిల్లావాసుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది. మరో 15 రోజుల్లో దేవన్నపేటలో రెండో మోటర్ కూడా రన్ చేసే అవకాశముంది. రెండో మోటర్ కూడా సక్సెస్ అయితే స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, వర్ధన్నపేట నియో జకవర్గాల్లో సుమారు 50వేల ఎకరాల్లో పంటలను సంరక్షించుకునే అవకాశం ఏర్పడుతుంది. అంతేకాకుండా గ్రేటర్ వరంగల్ మున్సి పల్ కార్పొరేషన్‌కు తాగు నీటి ఎద్దడి సమస్య తలెత్తే అవకాశం లేకుండా పోయింది. మూడోదశ మోటర్ రన్ అవ డంతో ప్రతి రోజూ ధర్మసాగర్ రిజ ర్వాయర్ నుండి గ్రేటర్ వరంగల్‌కు నీటిని తరలించి తాగునీటిని నిరంతరం విని యో గించుకునే అవకాశం ఏర్పడింది. అదేక్రమంలో చీట కోడూరు రిజర్వాయర్ నుండి జనగామ పట్టణ ప్రజలకు కూడా తాగు నీరందించడానికి సుగుమమైంది. ఈ వేస విలో తాగునీటి ఎద్దడిపై వ్యక్తమైన ఆందోళనలు మూడో దశ మోటర్ రన్ సక్సెస్‌తో మాయమైనట్టేనని అధికారులు వ్యాఖ్యానించారు.

'గ్రేటర్ వరంగల్'కు తాగునీటి ఎద్దడి ఇక లేనట్టే..

ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి గ్రేటర్ వరంగల్ తాగునీటి అవసరాలకు ప్రతిరోజు 7.5 ఎంసిఎఫ్‌టి నీటిని వినియోగించుకుంటారు. జూన్ 31వ తేదీనాటికి 130 రోజులపాటు ధర్మసాగర్ నుండి నీటిని తరలించుకోవడానికి మూడో దశలో మోటర్ రన్ కావడంతో అడ్డంకులు తొలగాయని బల్దియా అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. చీటకోడూర్ రిజర్వాయర్ నుండి జనగామ పట్టణానికి కూడా ప్రతిరోజు 0.40 ఎంసిఎఫ్‌టి నీటిని తాగునీటికి వినియోగించుకోవడానికి అడ్డంకులు తొలగడంతో నగరవాసులు ఊపిరిపీల్చుకున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించి సుమారు 40-50 వేల ఎకరాల్లో పంటలను పరిరక్షించుకునే అవకాశం ఏర్ప డిందని నీటిపారుదల శాఖాధికారులు తెలిపారు.

మొదటి, రెండో దశల మోటర్లతో వస్తున్న గోదావరి జలాలు

దేవాదుల ప్రాజెక్టు మొదటి, రెండో దశల నుండి ధర్మసాగర్ రిజర్వాయర్‌కు ఇప్పటికే 1 టిఎంసి గోదావరి జలాలు వస్తున్నాయి. మూడోదశలో మరో 1 టిఎంసి గోదావరి జలాలను రామప్ప నుండి ధర్మసాగర్ రిజర్వాయర్‌కు తరలించాల్సి వుంది. మూడో దశ మూడో ప్యాకేజీలో మోటర్‌ను మార్చి 19వ తేదీన రన్ చేసి తద్వారా 584 క్యూసెక్కుల గోదావరి జలాలు తర లించాలని భావించినా, సాంకేతిక సమస్యలతో 8 రోజులు ఆలస్యంతో 9వ రోజున గోదావరి జలాలను ఎట్టకేలకు ధర్మసాగర్ రిజర్వాయర్‌కు తరలించారు. దేవాదుల ప్రాజెక్టు మూడో దశ, మూడో ప్యాకేజీలో రామప్ప నుండి దేవన్నపేట వరకు 49.06 కిలోమీటర్ల టన్నెల్ ద్వారా గోదారవ జలాలను గ్రావిటీ ద్వారా తరలించి దేవన్నపేటలో 3 మోటర్లతో ధర్మసాగర్ రిజర్వాయర్‌కు 1,752 క్యూసెక్కుల నీటిని తరలించాల్సి వుంది. మరో 15 రోజుల్లో రెండో మోటర్‌ను కూడా దేవన్నపేట పంప్‌హౌజ్‌లో రన్ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ సూచనప్రాయంగా తెలిపారు.

గొర్రెలను సజీవ దహన దుండగులను అరెస్టు చేయాలి

సీపీఐ (ఎం) జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు నలగంటి రత్నమాల

నవతెలంగాణ-వరంగల్



350 గొర్రెలను సజీవ దహనం చేసిన దుండగులను అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సీపీఐ (ఎం) జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు నలిగంటి రత్నమాల అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నలిగంటి రత్నమాల మాట్లాడుతూ 20మార్చి 2025న ఖిలా వరంగల్ పడమట కోట, మట్టికోట తలుపుల బావి వద్ద స్థానిక పాస్టర్ దుగ్గిరాల కుమారి భర్త దుగ్గిరాల లక్ష్మణులు వారి జీవనోపాధి నిమిత్తం గొర్రెల షెడ్డు వేసుకొని గొర్రెలను అంగడిలో అమ్ముతూ కొంటూ వాటిని పోషించుకుంటూ అదే జీవనోపాధిగా బతుకుతున్నారు వారి ఇద్దరు కుమారులు కూడా ఇదే వృత్తిగా పనిచేస్తున్నారు. అయితే 20మార్చ్ రాత్రి సుమారు 8:30గంటలకు భోజనం నిమిత్తం వారి ఇంటికి వెళ్లగా దుండగులు కాపు కాసి మాటువేసి వారు వెళ్లగానే షెడ్ పై పెట్రోల్ తో గొర్రెలను మొత్తం షెడ్డును అంతటినీ తగులు పెట్టారు జీవాలను మిగతాజీవులు అయ్యాయి 350 గొర్రెల సర్వం కోల్పోయినారు వారి కుటుంబాన్ని ఆదుకొని దోచులను వెంటనే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వారు నష్టపోయిన మొత్తం రూ.50లక్షలు నష్టపరిహారం గా ఇవ్వాలి మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఠాగూర్ భవాని సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు ఠాగూర్ భవాని పసునూటి వేణు లక్ష్మణ్ కుమారి ప్రసాద్ శ్రీనాథ్ పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో

గీతాంజలి విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-నర్సంపేట



నవోదయ ప్రవేశ పరీక్షల ఫలితాలలో గీతాంజలి డీజీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారు. ఈ నెల 26న వెల్లడించిన ఫలితాలలో పాఠశాలకు చెందిన పీ.అభిరామ్, కే.అశ్విత,వీ. హిమబిందు అర్బన్ విభాగంలో సీట్లు సాధించారని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు తెలిపారు. పాఠశాల ఆవరణంలో గురువారం ప్రతిభను కనబర్చిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. పాఠశాల విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షలలో అత్యుత్త మార్కులతో సీట్లు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు.కష్టపడి చదువుతే ఫలితం దానంతట అదే వస్తుందనడానికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సౌజన్య రావు, వైస్ ప్రిన్సిపాల్ విమల, ఇంచార్జి జాగృతి, మ్యాథ్స్ ఉపాధ్యాయులు రాజు, అశోక్, చిరంజీవి, సౌమ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కష్టపడ్డ ప్రతీవిద్యార్థికి,ఉపాధ్యాయులకు మరియు సహకరించిన తల్లిదండ్రుల అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

వచ్చే నెల 27న బీఆర్ఎస్ బహిరంగ సభ

నవతెలంగాణ-పర్వతగిరి



ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో జన సమీకరణ చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పర్వతగిరి సొసైటీ చైర్మన్ ఎం మనోజ్ కుమార్ కోరారు. మండల కేంద్రంలో గురువారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25ఏండ్లు అవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్టు తెలి పారు. ఈ సభకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతారని, రాబోయే కాలమంతా బీఆర్ఎస్ పార్టీ దేనని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు గ్రామాలలో ప్రతిపక్ష పాత్ర పోషించి ప్రజల తరపున ఉండాలని కోరారు. వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులను కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లూనావత్ పంతులు, జిల్లా రైతుబందు మాజీ సభ్యులు సోమేశ్వరరావు, రైతుబంధు మాజీ మండల కో ఆర్డినేటర చిన్నపాక శ్రీనివాస్, మాజీ సర్పంచులు బండి సంతోష్, వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రాయితీపైన వ్యవసాయ యంత్ర పరికరాలు

నవతెలంగాణ-నెక్కొండ

వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2024-25లో భాగంగా నెక్కొండ మండల రైతులకు రాయితీపైన వ్యవసాయ యంత్ర పరికరాలు కేటాయించనునట్లు నెక్కొండ వ్యవసాయ అధికారి నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. లక్ష రూపాయల ధరలోపు ఉన్న పనిముట్లను మండల స్థాయి కమిటీ, లక్ష రూపాయలకు పైగా ధర ఉన్న పనిముట్లను జిల్లాస్థాయి కమిటీ ద్వారా రైతులను ఎంపిక చేస్తారన్నారు. వ్యవసాయం చేస్తున్న మహిళా రైతులు మాత్రమే ఈ పథకానికి అర్హులని, పనిముట్లు కావాల్సిన మహిళా రైతులు దరఖాస్తు, పాస్పోర్ట్ సైజ్‌ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్, రైతు వాటా డీడీ, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన మహిళల పేరుతో ఉన్న పట్టాదారు పాసుబుక్కు (రెవెన్యూ, అటవీ హక్కుల పాస్‌బుక్)లతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి మార్చి 28లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.



ఆదివాసీ స్వయం పాలన దిశగా రాము కృషి ఆదర్శం

పంచాయతీరాజ్ శాఖా మంత్రి సీతక్క

నవతెలంగాణ కొత్తగూడ

మండలంలోని మోకాలపల్లి గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క భర్త ఆదివాసుల బరేషన్ టైగర్ వ్యవస్థాపక కార్యదర్శి కుంజ రాము 20వ వర్ధంతి సందర్భంగా వారి స్మారక స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో తన జీవిత భాగస్వామి అయిన గతస్మృతులు తలుచుకొని భావోద్యానికిలోనయ్యారు. ప్రజా గాయకురాలు విమలక్కను ఆలింగనం చేసుకొని కన్నీటి పరంత రమయ్యారు. అనంతరం మాట్లాడుతూ రాము ఆదివాసుల హక్కులు స్వయం పాలన కోసం నిరంతరం కృషి చేశారని, ఇప్పుడున్న కుల సంఘాలకు, ప్రజా సంఘాలకు స్పూర్తి అని, తాను స్థాయిలో ఉండడానికి తన మార్గదర్శకత్వమేనని కొనియాడారు. జంగవానిగూడెం గ్రామంలో ఇటీవల మంత్రి మంజూరు చేసిన సమ్మక్క-సారక్క దేవాలయ సందర్శనార్థం గ్రామస్తులు ఆదివాసి సంప్రదాయ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు అభిమానులు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, మైపతి అరుణ్, రాష్ట్ర సంస్కృతిక కార్యదర్శి అగబోయిన రవి, ఉపాధ్యక్షులు మల్లెల రాము, మండల అధ్యక్షులు అలెం కష్ణ, పి సందీప్, సారయ్య, కాంగ్రెస్ నాయకులు వజ్జ సారయ్య, వెంకటేశ్వర్లు, మొగిలి, రూప్సింగ్ పాల్గొన్నారు.



ఏనుమాముల మార్కెట్‌లో మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గురువారం జేడీఎం ఉప్పుల శ్రీనివాస్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి గుగులోత్‌రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి రైతులకు, కార్మికులకు, గుమస్తాలకు మజ్జిగ పంపిణీ చేశారు. పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినట్టు తెలిఆపరు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మాదూరి వేద ప్రకాష్, అల్లే సంపత్, చింతలపల్లి వీరారావు, లింగారెడ్డి, ఇనుముల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

అంగడి వేలం వాయిదా

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి మంగళవారం నిర్వహించే సంత వేలం పాటలు వాయిదా పడ్డాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభించకపోవడంతో దుబారా ప్రకటించి ఈ నెల 29కి వాయిదా వేస్తున్నట్లు కార్యదర్శి సదానందం తెలిపారు. వేలంలో పాల్గొను టెండర్దారులు గ్రామపంచాయతీ కార్యదర్శి పేరిట డిడిలు తీసి ఎంట్రీ ఫీజు చెల్లించి ఈనెల 28 సాయంత్రం 5 గంటల వరకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.



ఆలయ నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ రంగనాయకులస్వామిగుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణం కోసం కొంగ కట్టమల్లు గురువారం తమవంతు సహాయంగా రూ.10116లు విరాళాన్ని అందజేశారు. అదే గ్రామానికి చెందిన చింతకాయల రమేష్-రమ దంపతులు ఆలయ నిర్మాణానికి రూ.2,116 విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పీహెచ్‌సీని సందర్శించిన జెడ్పీ సీఈవో



నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జడ్పీ సీఈఓ ఎం.విద్యాలత గురువారం సందర్శించి ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రికి ఇచ్చిన నిధులను కాంట్రాక్టర్లు ఏ మేరకు మరమ్మతులు చేశారో సూపర్‌వైజర్ శ్రీకాంత్‌ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న పలు సమస్యల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుమ్మడి కల్పన,ఎంపీఓరంగాచారి, డాక్టర్ మహేంద్ర పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం రాత్రి ఇఫ్తార్ విందు కళాశాల క్యాంటీన్‌లో ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు 45 రోజులపాటు పవిత్రంగా జరుపుకునే రంజాన్ చాలా ముఖ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో లా, మహిళా పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌లు డాక్టర్ సుదర్శన్, డాక్టర్ మధుశ్రీ, డాక్టర్ అసీం ఇక్బాల్, డాక్టర్ ఫిరోజ్, ఆర్ట్స్ కళాశాల ఎన్జీవో సంఘం అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి సుశీల్, కళాశాల బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి హుండీని గురువారం లెక్కించారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో భక్తులు హుండీలో వేసిన కానుకలు లెక్కించగా రూ.7,66,429లు ఆదాయంవచ్చినట్లు ఈవో కిషన్‌రావు తెలిపారు హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ అనిల్, మాజీ చైర్మన్లు పిడిశెట్టి కనకయ్య, మాడిశెట్టి కుమారస్వామి, అర్చకులు, సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

ఓగ్లాపూర్ మాజీ సర్పంచ్ మృతి



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ఓగ్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాసమల్ల జనార్ధన్ అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందారు. ఆయన గ్రామానికి ఎనలేని సేవలు అందించారు. ఆయన హయాంలో గ్రామంలోని బడుగు బలహీన వర్గాలకు చెందిన 70మందికి ఇండ్ల పట్టాలను అందించారు. మాజీసర్పంచ్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలువురు ప్రముఖులు భౌతికకాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

యువత సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-ఆత్మకూరు

యువకుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యువత సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులపై వివక్ష చూపించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యువత అభివృద్ధి చెందాలని రాజీవ్ వికాసంపథకం ప్రవేశపెట్టారని దీంతో ప్రతీ నిరుద్యోగికి న్యాయం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు రాజీవ్ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలనిసూచించారు. తక్కువసమయంలో అత్యధిక ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

ఈ సమావేశంలో వడ్డెపల్లి వేణు, కాడబోయిన రాజ్ కుమార్, రమేష్, శ్రీశైలం, సంతోష్ తదితరులు ఉన్నారు.

కాలువల నిర్మాణానికి సహకరించాలి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా విడుదల చేయి సాగునీటి కాలువల నిర్మాణం కోసం రైతులు సహకరించాలని హనుమకొండ ఆర్డీవో రమేష్ రాథోడ్ కోరారు. మండలంలోని గట్ల నర్సింగాపూర్, ముల్కనూర్, వంగర గ్రామాల్లో కాలువల భూ సేకరణ కోసం రైతులతో గ్రామసభలు గురువారం నిర్వహించారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ మెయిన్ కెనాల్ నుండి డిస్ట్రిబ్యూషన్ కాలువల కోసం భూ సేకరణ చేస్తున్నామని తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ చైతన్య, భూ సేకరణ సూపరిండెంట్ రాజకుమార్, ఇరిగేషన్ ఏఈ సుధీర్, తాసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

నవతెలంగాణ-ఆత్మకూరు

కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళల అండగా ఉంటానని నీరుకుల్ల మాజీ సర్పంచ్ ఉడుత సంగీతమహేందర్ అన్నారు. మండలంలోని నీరుకుల్ల గ్రామానికి చెందిన వేల్పుల సాంబలక్ష్మి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు గురువారం మాజీ సర్పంచ్ 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అర్షం వరుణ్ గాంధీ, సోషల్ మీడియా మండల ప్రెసిడెంట్, పిఎసిఎస్ డైరెక్టర్ ఉడుత రాజేందర్, యువ నాయకులు ఉడుత మాధవ్, న్యాతకాని ప్రదీప్, నాగారపు మొగిలి పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం మండల కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం ఆవరణలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సామల మధుసూదన్ ఇటీవల ఎన్నిక కాగా గౌరవ అధ్యక్షులుగా వావిలాల వేణుగోపాలప్రసాద్ కందగట్ల ప్రకాష్, ఉపాధ్యక్షులుగా బాసని చంద్రమౌళి గుర్రం ఆశోక్ ప్రధాన కార్యదర్శిగా సామల రవీందర్ కోశాధికారిగా రంగు శ్రీధర్, సహాయ కార్యదర్శులుగా బడుగు రవీందర్ బాసాని సదాశివుడు కార్యనిర్వహకులుగా బాసాని నాగభూషణం సోషల్ మీడియా ఇంచార్జిలుగా బడుగు అశోక్ దాసి శ్రావణ్కుమార్, ముఖ్యసలహాదారులుగా పల్నాటి జలేందర్ బాసాని లక్ష్మీనారాయణ బూర ఈశ్వరయ్య, సామల మల్లయ్య బాసాని కుమారస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుడు బాసాని చంద్రప్రకాష్ వెల్లడించారు. ఈ సందర్భంగా నూతన కార్యవరన్ని చంద్రప్రకాష్తో పాటు పలువురు నాయులు శుభాకాంక్షలు తెలిపారు. పద్మశాలి సంఘం సంక్షేమానికి కృషి చేయాలని వారిని కోరారు.

మాజీ కౌన్సిలర్‌కు సన్మానం



నవతెలంగాణ-పరకాల

పరకాల పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో స్థానిక 17వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ పాలకుర్తి గోపికి బీఆర్ఎస్ వార్డు కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గోపి మాట్లాడుతూ ప్రజలకు చేసిన సేవలను గుర్తించుకొని నన్ను సన్మానించిన పార్టీ నాయకత్వానికి, వార్డు ప్రజలకు అందరికీ రుణపడి ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో చట్ల వెంకటేశ్వర్లు, చందుపట్ల నరసింహారెడ్డి, నక్క చిరంజీవి, మోటము భద్రయ్య, సారంగపాణి, రాయబారంపు అనిల్, బండి శ్రీనివాస్, అల్తాఫ్, సంబశివరెడ్డి, యేసు, పి.రజిత, కోమల శయుని, జెరిన తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు అర్థరహిత విమర్శలు మానుకోవాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కొంత మంది బీఆర్ఎస్ నాయకులు అర్థరహిత విమర్శలు చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ ఎద్దేవ చేశారు. గురువారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పవన్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో మాజీఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అనుచరులు రంజిత్‌రెడ్డి రౌడీలను పెంచి పోషించడంతో అమాయకులపై దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేయడంతోపాటు అడుగడుగునా భూ కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నేడు ప్రశాంతంగా ఉన్న వరంగల్ పశ్చిమ నియోజవర్గాన్ని మళ్లీ భూకబ్జాలతో కలుషితం చేసే ప్రయత్నం బీఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని విమర్శించారు. జిల్లాలో వరంగల్ పశ్చిమ నియోజికవర్గం అభివృద్ధి విషయంలో ముందుకు దూసుకుపోతుంటే చూసి ఓర్వలేని వినయ్‌భాస్కర్ అనుచరులు విషప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు తడక సుమన్, సైండ్ల శ్రీకాంత్, బొంత సారంగం, వల్లెపు రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు దీపక్ రెడ్డి, కౌటిల్ రెడ్డి, సిరబోయిన సతీష్, సంజయ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

దేవాదుల ట్రయల్ రన్ విజయవంతం





- దేవాదుల పంప్ హౌస్ నుంచి ధర్మసాగర్
- రిజర్వాయర్‌కు గోదావరి జలాలు
- ఒక మోటర్ ఆన్‌చేసి నీటిని విడుదల చేసిన మంత్రులు

నవతెలంగాణ-ధర్మసాగర్

ఎట్టకేలకు దేవాదుల రాయల్ రన్ విజయవంతం అయింది. బుధవారం అర్థరాత్రి 2:30 నిమిషాలకు దేవాదుల పంప్ హౌస్ నుండి ధర్మసాగర్ రిజర్వాయర్‌కు గోదావరి జిల్లాలను ఒక మోటర్ ను విడుదల చేయడం జరిగింది. అధికారులు ఒక మోటర్ ను ఆన్ చేసి విడుదల చేయడంతో గురువారం అధికారికంగా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో భారీనీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, గృహనిర్మాణ శాఖ, ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ముఖ్య అతిథిగా విచ్చేసి దేవన్నపేట దేవాదులపంప్ హౌస్ నుండి మోటర్ ఆన్ చేయడం జరిగింది. దీంతో రిజర్వాయర్ లోనికి నీటి విడుదల కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గడిచిన 10 ఏళ్లలో నాటి పాలకులు ఈ రాష్ట్రానికి ఏం చేశారో మీకు తెలియందికాదని, నేడు 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం స్టార్ట్ చేసిన ఈ దేవాదుల ప్రాజెక్టు ఈనాడు తెలుగు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే రావటం జరిగిందన్నారు. కేవలం రైతులకు మేలు చేయాలని సంకల్పంతో ఆ శాఖకు సంబంధించిన అధికారులు అందరినీ పరుగుపెట్టించి ఒక మోటార్‌ను సక్సెస్ చేయడంజరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాన్ని మరింత సస్యశ్యామలం చేసేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లుగా పెండింగ్ ఉన్న దేవాదుల ప్రాజెక్టు, నల్లగొండ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో పూర్తిచేస్తామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాగరాజు, యశస్వినిరెడ్డి, జిల్లా కలెక్టర్, మేయర్, దేవాదుల ప్రాజెక్టు అధికారులు, కాంట్రాక్టర్లు స్థానిక నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం : కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-నయీంనగర్

రెడ్‌క్రాస్ పాలకవర్గం అభినందనీయమైన సేవలు అందిస్తున్నదని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రశంసించారు. హనుమకొండ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ పాలకవర్గ సమావేశం గురువారం రెడ్‌క్రాస్ భవనంలో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పి. ప్రావీణ్య, సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్‌రెడ్డితో కలిసి నిర్వహించారు. కలెక్టర్‌ని రెడ్‌క్రాస్ పాలకవర్గ సభ్యులు పూలమొక్క అందించి సత్కరించారు. అనంతరం కలెక్టర్ రెడ్ క్రాస్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న అదనపు భవనాన్ని పరిశీలించి, రెడ్ క్రాస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ ఆదాయం, వ్యయాలను సమీక్షించి, పాలకవర్గ సభ్యులతో చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెడ్‌క్రాస్ పాలకవర్గం అభినందనీయమైన సేవలు అందిస్తున్నదని ప్రశంసించారు. రెడ్‌క్రాస్ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు పెద్ది వెంకటనారాయణగౌడ్, బొమ్మినేని పాపిరెడ్డి, ఈవి. శ్రీనివాసరావు, పుల్లూరు వేణు గోపాల్, డాక్టర్ ఎం. శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి, డాక్టర్ హెచ్.సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణరెడ్డి, బాశెట్టి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వృక్షాలుగా ఎదుగుతున్న కోనోకార్పస్... ప్రమాదంలో ప్రజారోగ్యం

- స్పీకర్ నిర్ణయంతో నైనా తొలిగించేనా...?



నవతెలంగాణ-పరకాల

గత బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో హరితహారంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున కోనోకార్పస్ మొక్కలనునాటడం జరిగింది. అందులో భాగంగానే పరకాల పట్టణంలో సైతం పార్కులు, డివైడర్‌లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్‌సంస్థల్లో కోనోకార్పస్ మొక్కలు నాటారు.వీటిని నాటిన అనంతర కాలంలోనే కోనోకార్పస్ మొక్కలతో వాతావరణం విషతుల్యత దెబ్బతిని ప్రజల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నట్లు పలు అధ్యాయనాలు వెలుగులోకి వచ్చాయి. దాంతో స్పందించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే రాష్ట్రవ్యాప్తంగా కోనోకార్పస్ మొక్కలను తొలగించుటకు ఆదేశాలుసైతం జారీచేసింది. ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే చాలా ప్రాంతాల్లో ఈ కోనోకార్పస్ మొక్కలను తొలగించడం జరిగింది. అదేపరకాల పట్టణంలో మాత్రం నేటికీ కోనో కార్పస్ మొక్కలను తొలగించకపోవడం గమనార్హం. ప్రస్తుతం ఆ మొక్కలు పరకాల పట్టణంలోని అనేక ప్రాంతాల్లో మహావృక్షాలను తలపిస్తున్నాయి. ఈ మొక్కలను తొలగించాలని గత రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నప్పటికీ పరకాల పట్టణంలో మాత్రం నేటికి తొలగించక పోవడంపట్ల అధికార యంత్రంపై అనేక విమర్శలు తలెత్తుతున్నాయి. ప్రజల ఆరోగ్యం పట్ల మున్సిపల్ అధికారులకు పట్టింపు లేదా అని పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో నాటిన కోనోకార్పస్ మొక్కలు యుద్ధ ప్రాతిపదికన తొలగించాలంటు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ప్రస్తుత స్పీకర్ సూచనతోనైనా పరకాల పట్టణంలో మహావృక్షాలుగా ఎదిగిన కోనోకార్పస్ మొక్కలను తొలగించి ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థులకు కృత్యాధార పద్దతుల్లో విద్యాబోధన చేయాలి

నవతెలంగాణ-ఐనవోలు

కృత్యాధార బోధనా విధానాలు, సమ్మిళిత విద్యా బోధన, సమాజ భాగస్వామ్యంతో అభివృద్ధి పథంలో నడుస్తున్న అనుసరణీయ విధానాలు మండలం లోని అన్నిపాఠశాలల్లో అమలు చేయాలని జిల్లాఅకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. (ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్) పాఠశాలల జంటీకరణ కార్యక్రమంలో భాగంగా ఒంటిమామిడిపల్లి ఉన్నత పాఠశాలకు ముఖ్యఅతిధిగా హాజరైన శ్రీనివాస్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా ఎలాంటి పరిజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చో వివరించారు. 2023-24 తొలి దశ పిఎం శ్రీ పాఠశాలల్లో ఎంపికైన నాటి నుండి నేటి వరకు పాఠశాలకు పూర్వ ప్రాథమిక విద్యార్థులకు ఆట వస్తువులు, కృత్యాలు, బోధనాభ్యాసన సామాగ్రి, గణిత సర్కిల్, సైన్స్ సర్కిల్, యూత్ క్లబ్, ఎకో క్లబ్, బాలికలకు స్వయం రక్షణ కార్యక్రమంలో భాగంగా కరాటే శిక్షణ, సైన్స్ ల్యాబ్, ఆట వస్తువులు, చెత్త బుట్టలు, 10 కంప్యూటర్లు, ప్రింటర్, గ్రంథాలయం, కిచెన్ గార్డెన్ తదితర సౌకర్యాల కల్పనలో భాగంగా ప్రభుత్వం దాదాపు రూ.10లక్షల నిధులు మంజూరు చేసిందని ఈ నిధుల ద్వారా ఇప్పటికే 300 మంది విద్యార్థులను నాగార్జున సాగర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి సందర్శించి, క్షేత్ర పర్యటనలో భాగంగా జిల్లా సైన్స్ సెంటర్, భద్రకాళి బండ్, వనవిజ్ఞాన్ సందర్శించి, నిట్ వరంగల్‌లో అన్నిరకాల ల్యాబ్‌లు, క్లాస్‌రూమ్‌లు, లైబ్రరీ తో పాటు సీనియర్ ప్రొఫెసర్లతో భవిష్యత్తు నిర్మాణం లో కీలక సమయం ఈ పాఠశాల విద్యా అని అవగాహన కల్పించారు. అయితే ఈ పీఎం శ్రీ ఒంటి మామిడిపల్లి పాఠశాలలో జరుగుతున్న ఇంతటి అభివద్ధి పనులను వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులకు ప్రత్యేకంగా ఒకరోజు చూపించాలన్న జిల్లా అధికారుల ఆజ్ఞ మేరకు గురువారం పాఠశాలకు ఐనవోలు మండలం లోని గర్మిళ్లపల్లి, ముల్కలగూడెం, పెరుమాండ్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన 120 మంది విద్యార్థులు 15 మంది ఉపాధ్యాయులు ఉదయమే ఒంటిమామిడిపల్లి కి చేరుకొని పాఠశాల ఆవరణలో ఆట వస్తువులతో ఆడుతూ పాడుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పులి ఆనందం మాట్లాడు తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు, ప్రభుత్వం ఎన్నో రకాల సౌకర్యాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగంచేసుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు.

అపార్టుమెంట్‌లపై జరిమానాను వెంటనే రద్దు చేయాలి : రెంటాల



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సెల్ఫ్ అసిస్మెంట్‌లో దొర్లిన తప్పుల వలన కొన్ని అపార్ట్‌మెంట్‌లో ఉన్న ఫ్లాట్‌లకు ఎలాంటి పొరపాట్లు లేకున్నా అధికారులు 25 రెట్లు జరిమాన విధించడం వల్ల జీడబ్ల్యుఎంసీలో రూ.29 కోట్ల జరిమానాలు పెండింగ్‌లో ఉన్నాయని తక్షణమే ప్రభుత్వం పెనాల్టీని రద్దు చేయాలని ట్రై సిటీ అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రెంటాలా కేశవరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెనాల్టీ కట్టాలని కార్పొరేషన్ అధికారులు అపార్ట్మెంట్‌వాసులకు నోటీసులు జారీచేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం వరంగల్‌లో నగర మేయర్ గుండు సుధారాణి కేశవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నోటీసుల జారీ నిలిపివేసి పన్నులు మాత్రమే వసూలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ సమావేశంలో పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి పెనాల్టీ రద్దుపై అపార్ట్మెంట్ వాసులపక్షాన మాట్లాడి సీఎంరేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేసినట్టు గుర్తు చేశారు. 90 శాతం ఓటిఎస్ వన్‌టైం సెటిల్మెంట్‌లో పెనాల్టీ ఉన్నవారికి అవకాశం కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించి త్వరలో ప్రభుత్వం నుండి అనుకూలంగా ఆదేశాలు వస్తాయని మేయర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ద్వారకసాయి అపార్ట్మెంట్ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, లక్ష్మీనిలయం వికాస్ నగర్ అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు ఆనందం, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వడ్నాల నరేందర్, నాయకులు వేణుగోపాల్ పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తుల ఆహ్వానం

- ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణా రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలతో ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువవికాసం పథకం ప్రకటించింది. ఈ పథకం కింద ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ/ఈడబ్లూఎస్ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించినది. హనుమకొండ జిల్లాలోని అర్హత ఆసక్తి గల వారు **OBMMS** ఆన్‌లైన్ పోర్టల్ **https://tgobmmsnew.cgg.gov.in** ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఆర్.బాలరాజు తెలిపారు..

అర్హత ప్రమాణాలు ...

కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి రూ.1.50లక్షలు , పట్టణ ప్రాంతం వారికి రూ.2లక్షలు మించకుండా ఉండాలి. రేషన్ కార్డ్ / ఆదాయ ధృవీకరణపత్రం, వ్యవసాయేతర పథకాలు ఎంచుకునే వారి వయసు 21 నుండి 55 ఏళ్ల మధ్య, వ్యవసాయ పథకాలు ఎంచుకునే వారి వయసు 21 నుండి 60 ఏళ్ల మధ్య ఉండాలి.

జతపరచవలసిన ప్రతులు ...

ఆధార్ కార్డ్, రేషన్‌కార్డు /ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదారు పాస్ పుస్తకం, సదరం సర్టిఫికేట్, పాస్ ఫొటోలతో

ఏప్రిల్ 5లోపు **https://tgobmmsnew.cgg.gov.in** వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకుని సంబధిత ఆన్‌లైన్ ధరఖాస్తుకు ధృవీకరణ పత్రాలను జతచేసి సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం / మున్సిపాలిటీ కార్యాలయంలో సమర్పించవలెను. మరిన్ని వివరాలకు **https://tgobmmsnew.cgg.gov.in** వెబ్ సైట్ ను సందర్శించాలని సూచించారు.

పశువైద్యశాలలో వైద్యుడిని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలో పశువైద్యశాలకి పర్మినెంట్ డాక్టర్‌ను ఏర్పాటు చేయాలని జీఎంపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైద్యశాలకి డాక్టర్ని ఏర్పాటు చేయాలని పత్రికలముఖంగా తెలుపగా అధికారులు స్పందించి వారానికి రెండు రోజులు వైద్యశాలకు వచ్చే డాక్టర్‌ను ఏర్పాటు చేశారని అయితే పూర్తిస్థాయిలో డాక్టర్ అందుబాటులో లేక మండలానికి సంబంధించిన గ్రామాల్లోని రైతులు వెటర్నరీ హాస్పిటల్‌పై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గొల్లకురుమలు గొర్లకు మేకలకు పశువులకు ఏమైనా వ్యాధులు వస్తే ప్రైవేటు డాక్టర్లను సంప్రదించాల్సి వస్తుందని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి మండలానికి ఒక డాక్టర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-నక్కలగుట్ట

ట్రాఫిక్ నిబంధనలపై ప్రతీ ఆటోడ్రైవర్ అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ ఎస్ఐ రామారావు అన్నారు. గురువా రం జీడబ్ల్యూఎంసి 31 డివిజన్ న్యూశాయంపేట రాజరాజేశ్వరి ఆటో యూనియన్ అధ్యక్షులు వేల్పుల సాంబమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతి డ్రైవరు యూనిఫాం, లైసెన్సు కలిగి ఉండవలెనని, అలాగే డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ క్యాషియర్ సురేష్, గుండు సత్యనారాయణ, లక్ష్మణ్, ప్రతాప్, సీనియర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

భూకబ్జాదారుల నుండి రక్షించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తమ భూమిని అక్రమంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని కబ్జాదారుల నుండి తమ భూమిని కాపాడి న్యాయం చేయాలని భూ బాధితులు చిట్టిరెడ్డి రజనీకర్‌రెడ్డి కోరారు. గురువారం హనుమకొండ ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూ బాధితుడు చిట్టిరెడ్డి రజనీకర్‌రెడ్డి మాట్లాడుతూ తాము దుగ్గంపూడి జోజి రెడ్డి దగ్గర 30 మందిని కలిసి కుమార్‌పెల్లి శివారులో సర్వేనెంబర్ 126, 117 ఎకరం మూడు గంటల భూమి కొనుగోలు చేశాము. 2017లో భూమి కాస్ట్ చేయించాము. కానీ 2017లో మాపై దాడి చేసి మమ్మల్ని చంపుతామని బెదిరించి మీ భూమి 117 కాదు 126 అని చెప్పి తమ భూమి ఎక్కడ ఉందో చూసుకోమని తమపై రంజిత్ రెడ్డితో పాటు 20మంది గుండాలు దాడి చేసి గాయపరిచారని వాపోయారు. ఆనాటి నుండి మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అండదండలతో తమను ఇబ్బందులకు గురి చేస్తూ తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారని అన్నారు. ఇది విషయం గతంలో కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని అక్కడ, సిపి కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే అక్కడ ఎక్కడ కూడా భూమిక కాగితాలు తీసుకుని రాకుండా అధికారులను తప్పుదోవ పట్టిస్తూ తన తల్లి సోదరిని ముందు పెట్టి సెంటిమెంట్ వచ్చేలా చూసుకొని తమ భూమి లోకి తమను వెళ్లకుండా ఆపుతున్నారని తమ భూమి తమకు అప్పగించి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విజయ, శ్రీలత, కొండయ్య, అనంతలక్ష్మి, మహేందర్, ధనలక్ష్మి, తనీషా, సురేష్, గణేష్, మాధవరెడ్డి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐటి విద్యార్థిని గోల్డ్‌మెడల్ ప్రదానం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రొఫెసర్ ఎవి.రమణరావు స్మారక ఉపన్యాసం, బంగారు పతక ప్రధానోత్సవం గురువారం వరంగల్ నిట్‌లోని మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగం సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఆలుమ్ని ప్రారంభించిన ఈ ప్రతిష్టాత్మక బంగారు పతకాన్ని, ప్రొఫెసర్ ఎవి.రమణరావు స్మృతిలో, ప్రఖ్యాతి గాంచిన చివరి సంవత్సరం బి.టెక్ విద్యార్థిని హర్షితఆర్.సజ్జాన్‌కు ఆమె అసాధారణమైన సమగ్ర ప్రదర్శనకు గుర్తింపుగా ప్రదానం చేశారు. ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి ప్రధాన అతిథిగా ఆన్‌లైన్ ద్వారా హాజరయ్యారు. అంతర్జాతీయ సంబంధాలు అలుమ్ని వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాసరావు, గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఎంఎంఈడి హెచ్ఓడీ ప్రొఫెసర్ ఎన్.కిషోర్‌బాబు, ప్రారంభించి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓకి చెందిన డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లేబొరేటరీ శాస్త్రవేత్త జి.జగన్‌రెడ్డి అడిటివ్ మాను ఫ్యాక్చరింగ్, మెటలర్జీ మెటీరియల్స్ ఇంజినీరింగ్‌లో పెరుగుతున్న ప్రాముఖ్యతపై మాట్లాడారు. ప్రముఖ అలుమ్ని ఎవి.శేషగిరిరావు,కల్నల్ డాక్టర్‌రాజు దట్ల ప్రొఫెసర్ ఎవి.రమణరావుతో తమ అనుబంధాన్ని పంచుకున్నారు.

ఫ్రొబెల్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలో ఫ్రొబెల్ మోడల్ హైస్కూల్లో గురువారం గ్రాడ్యుయేషన్ డే ఓపెన్ హౌస్‌ను నిర్వహించారు. నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యార్థులకు ఓపెన్ హౌస్ ప్రోగ్రాం అకాడమీలో బోధించిన పాఠ్యాంశాలు చార్ట్స్ డెమో ప్రదర్శనలు చేశారు. ఎల్కేజీ యూకేజీ కిన్డర్ గార్డెన్ విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానం చేశారు అనంతరం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, డిగ్రీ మెడల్స్ ప్రదానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ పిల్లలకు మొబైల్ ఫోన్ ఇవ్వడం వల్ల మానసికంగా శారీరకంగా కృంగిపోయి వ్యాధులు వస్తున్నాయని, వాటినీ తల్లిదండ్రులు పిల్లలకు దూరంగా ఉంచాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం టీచర్స్ పేరెంట్స్ పాల్గొన్నారు.

మల్లూరు ఆలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-మంగపేట



రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధికెక్కిన మండలంలోని శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ హుండీలను గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరకాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎస్ కవిత ఆలయ ఈవో సత్యనారాయణ పర్యవేక్షణలో లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సత్యనారాయణ మాట్లాడుతూ... గడిచిన 82 రోజులలో ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన 8 హుండీల ద్వారా యాత్రికులు సమర్పించిన కానుకలను లెక్కించినట్లు తెలిపారు. కాగా ఈ హుండీల ద్వారా 6, 67,93 3 రూపాయల ఆదాయం సమకూరినట్లు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపులో దేవస్థాన అర్చకులు రాజశేఖర్ శర్మ పవన్‌కుమార్, ఆచార్యులు ఈశ్వర్ చంద్ర శర్మ మణుగూరు, కొత్తగూడెం పట్టణాలకు చెందిన శ్రీవారి సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.



సరస్వతీ పుష్కరాలకు

ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

సరస్వతీ పుష్కరాలకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ సూచించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయం నుండి వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయన మాట్లాడారు. నిర్దేశిత సమయానికి పుష్కరాల పనులను పూర్తి చేయడం కోసం డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతివారం జరుగుతున్న పుష్కరాల పనులను పర్యవేక్షించాలని తెలిపారు. వీఐపీ పుష్కర ఘాట్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. స్నానఘట్టాలు, బట్టలు మార్చుకునే గదులు, చలువ పందిళ్ళ ఏర్పాటుతో పాటు గోదావరి తీరంలో తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. పంచాయితీ రాజ్ శాఖ చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీటి ట్యాంకు నిర్మాణం పైపులైను ఏర్పాటు, పార్కింగ్ స్థలాల వద్ద నీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. టూరిజం శాఖ ద్వారా టెంట్ సిటీ ఏర్పాటు చేయనున్నందున వివిధ పరిశ్రమల టెంట్ సిటీ ఏర్పాటుకు స్థల సేకరణ చేపట్టాలన్నారు. దేవాదాయశాఖ ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ నెలాఖరు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్‌శాఖ ట్రాన్సఫార్మర్ల ఏర్పాటు, కరెంట్ పోల్స్ మార్చుట, తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పంచాయతీశాఖ ద్వారా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, అదనపు సిబ్బందిని నియమించాలని తెలిపారు. తాత్కాలిక ఆర్‌టిసి బస్టాండ్ నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. ఏప్రిల్ 30 వరకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపి ఓ నారాయణరావు, సిపిఓ బాబా రావు, డిపో మేనేజర్ ఇందు తదితరులు పాల్గొన్నారు.

ఊరంతా నిద్రలో ఉండగానే వారంతా చీపురు పట్టుకుని రోడ్లు శుభ్రం చేస్తారు. మనం మేల్కొనక ముందే కాలనీలు, వీధులను శుభ్రం చేస్తారు. రెక్కలు ముక్కలు చేసుకున్నా బతుకులో మార్పు రాని దుస్థితి. చీపురు పట్టి ఊడ్చి... ఊడ్చి.. వెన్ను నొప్పితో బాధపడుతున్నా.. తక్కువ వేతనంతోనే చలికి వణుకుతూ, వర్షంలో తడుస్తూ విధులు నిర్వహించక తప్పదు. అయినా రక్షణ కరువై ప్రమాదాల భారిన పడితే వారి కుటుంబాలు రోడ్డున పడాల్సిందే. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడించిన సమయంలో కరోనా వారియర్స్‌గా ముందు వరుసలో నిలిచి సేవలందించారు. వైద్య సిబ్బంది తర్వాత ముందు వరుసలో ఉన్నదీ వారే. అయినా తగిన గుర్తింపు లేక అవస్థలు పడుతున్నారు. వారే మున్సిపల్ పారిశుధ్య కార్మికులు.



సఫాయి.. నీకో సలాం...

- కోడి కూతకు ముందే పనుల్లోకి...
- అర్ధరాత్రి వరకు విధుల్లోనే..
- పని బారెడు...వేతనం చారెడు
- కార్మికులకు భారంగా కుటుంబ పోషణ

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపాలిటీలో 155మంది మాత్రమే పారిశుధ్య కార్మికులు ఉన్నారు. ఇందులో 95మంది పురుషులు, 30 మంది మహిళా కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే 155మంది కార్మికుల్లో పారిశుధ్య పనికి 60 మందిని మాత్రమే కేటాయించి, మిగిలిన కార్మికులను మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖలతోపాటు, డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. దీంతో సరిపడా కార్మికులు లేకపోవడంతో వీధుల్లో ఉండే కార్మికులకు పని భారం ఎక్కువ అవుతున్నది. ఇదిలా ఉంటే సింగరేణి కాంట్రాక్టు కార్మికులు సైతం కేవలం 120 మంది మాత్రమే విధులలో ఉండడంతో వారికి కూడా పని భారం తప్పడం లేదు. ప్రజల ఆరోగ్య రక్షణకు ఎంతగానో కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల నిరంతర రక్షణను పట్టించుకోవడం లేదనే విమర్శలొస్తున్నాయి. ప్రతి సంవత్సరం చలికాలంలో స్వెట్టర్లు, చేతికి గ్లౌజులు, మాస్కులు, సబ్బులు, కొబ్బరి నూనె, వర్షాకాలంలో రెయిన్ కోట్లు, ప్రభుత్వం పంపిణీ చేయాల్సి ఉండగా ఎట్టకేలకు మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ ఆధ్వర్యంలో



మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 20న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా సుమారు 4లక్షల విలువైన చేతి గ్లౌజులు, మాస్కులు, సబ్బులు, కొబ్బరి నూనె అందించి కొంత భరోసా ఇచ్చినా ఇతర సమస్యలు వారినరి వెంటాడుతున్నాయి.

సమస్యలు పరిష్కరించాలని వేడుకోలు

కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి అంచలంచలుగా ఎదుగుతూ నగర పంచాయతీ, మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ పొంది, సింగరేణి బొగ్గు ఉత్పత్తితోపాటు పారి శ్రామిక ప్రాంతంగా విరాజిల్లుతోంది. దీంతోపాటు జిల్లా కేంద్రం కావడంతో ఇతర జిల్లాల నుండి సైతం ప్రజలు వ్యాపారాల నిమిత్తం ఇక్కడ జీవనం కొనసాగిస్తున్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో సుమారు లక్ష జనాభా ఉంటుంది. జనాభాకు సరిపడా కార్మికులను నియమించకపోవడంతో ఉన్న కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం దృష్టిసారించి మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

కార్మికుల నియమాకానికి చర్యలు తీసుకుంటాం



భూపాలపల్లి మున్సిపాలిటీలో కార్మికుల కొరత ఉన్నది వాస్తవమే. ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే సరిపడా నూతన కార్మికులను నియమిస్తాం. ఈనెల 20న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా షు, డ్రస్సులు, సబ్బులు, గ్లౌజులు, కొబ్బరి నూనెను అందించాం. ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేస్తాం. ప్రధానంగా పారిశుద్ధ కార్మికులకు రక్షణ కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తాం.

-బిర్రు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, భూపాలపల్లి

చాలీచాలని జీతంతో 26 ఏండ్లుగా పనిచేస్తున్న



భూపాలపల్లి గ్రామపంచాయతీ గా ఉన్నప్పటినుండి గత 26 ఏళ్లుగా చాలీచాలని జీతంతో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాను. భార్య ఇద్దరు కూతుళ్ల ఒక కొడుకుతో జీవనం కొనసాగిస్తున్నాను. ప్రతిరోజు కాలువలు శుభ్రం చేస్తాను. చెత్త బండిమీద వెళ్లి తడి చెత్త పొడిచెత్తను సేకరిస్తాను. మురికి కుప్పలతోనే నా జీవితం గడుస్తుంది. ఒక్కసారి స్నానం చేసిన సైతం దుర్వాసన పోదు. చాలీచాలని జీతంతో జీవనం సాగిస్తున్నాం. మా కష్టానికి దగ్గ ప్రతి ఫలం దక్కడం లేదు. ప్రభుత్వం స్పందించి వేతనాలు పెంచి ఆదుకోవాలి. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాసింపల్లి, జంగేడు, పుల్లూరి రామయ్యపల్లి, మహబూబ్ పల్లి నుండి చాలామంది మహిళా కార్మికులు ఉదయమే నాలుగు గంటలకు పని ప్రదేశానికి వస్తారు. ఆ సమయంలో రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి.

-బండారి బాబు, మున్సిపల్ కార్మికుడు

కనీస వేతనం రూ.26,000 చెల్లించాలి



గత 20 సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాను. భార్య ఇద్దరు పిల్లలతో అరకొర జీతాలతో జీవనం సాగిస్తున్నాను. పెరిగిన ధరలకు అనుగుణంగా సంపాదన లేదు. మా కష్టానికి ఫలితం లేదు. ప్రభుత్వం, అధికారులు స్పందించి పనికి తగ్గ వేతనం ఇవ్వాలి.

-సోమిడి రామస్వామి, మున్సిపల్ కార్మికుడు

జీతాలు పెంచి సకాలంలో అందించాలి



గత తొమ్మిది సంవత్సరాలుగా మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాను. భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. అసలే వచ్చేదే కొద్ది జీతం అదికూడా సమయానికి రాక ఇబ్బంది పడుతున్నాం. కావున ప్రభుత్వం అధికారులు స్పందించి జీతాలు పెంచాలి. సకాలంలో జీతాలు అందించాలి. కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.

-ఒంటేరు రాజుకుమార్, మున్సిపల్ కార్మికుడు

ప్రజా సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-భూపాలపల్లి







జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల్ని పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జె వెంకటేష్, జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాలలోని పలు గ్రామాలలో ప్రజా స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. పలు గ్రామాలలో డబల్ బెడ్ రూమ్‌లు పంపిణీ చేయాలని, కేటాయించిన డబల్ బెడ్ రూమ్ లో సౌకర్యాలు కల్పించాలన్నారు. జిల్లా ప్రజలకు మౌలిక సౌకర్యాలు అందించాలని,. ఈ వేసవికాలంలో యుద్ధ ప్రాతిపదికన ట్యాంకర్ల ద్వారా మంచినీటి కొరత అన్ని గ్రామాలకు అందించాలన్నారు. పలిమల, ముత్తారం, కాటారం, మహదేవపూర్, మలహర్రావు మండల కేంద్రాల్లో ఇండ్లకు పట్టాలనిదించాలన్నారు. పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని, జిల్లాలో వరి తర్వాత పెద్ద పంట అయిన తునికాకు సేకరణ పని గిరిజనులు, గిరిజనేతరులు చేస్తున్నారని, ఇప్పటి వరకు గత సంవత్సరం తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలన్నారు. సింగరేణి, జెన్ కో, మేడిగడ్డ, అన్నారం పరిశ్రమలో ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన నిర్వాసితులందరికీ నష్టపరిహారం అందించాలన్నారు. జిల్లాలో అంతర్గత రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారని, సదుపాయాల సౌకర్యానికి దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్న ఈ కాలంలో ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ట్యాంకర్ల ద్వారా మంచి నీటి కొరత ఉన్న ప్రాంతాలలో సరఫరా చేయించాలన్నారు. దుబ్బపల్లి, కాపురం, గడ్డిగానిపల్లి, గ్రామాలను తరలించి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద ఇండ్ల నిర్మాణం చేయాలన్నారు. జిల్లాలోపోడు భూములు దున్నుకోవడానికి ట్రాక్టర్లకు అనుమతించాలన్నారు. ఫారెస్ట్ అధికారుల దాడులు నిలిపివేయాలని, జిల్లాలో ఉన్న ఉపాధి కూలీ పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. జిల్లా ప్రజల చిరకాల కోరిక అయినా రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేయాలన్నారు.జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని పేద రైతులకు సాగు చేసుకోవడానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లా లో కోతులు,కుక్కల బెడత నుండి ప్రజల్ని రక్షించాలన్నారు. జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా నాయకులు చెన్నూరి రమేష్, గుర్రం దేవేందర్, వెలిశెట్టి రాజయ్య, ఆత్కూరి శ్రీకాంతు గడప శేఖర్, ఆకుదారి రమేష్, కుందాం బుధారం, వి విజయలక్ష్మి, బి క్రాంతి, సిహెచ్ రవికుమార్, ఎమ్ రాజేందర్, కే రాజేందర్, సుబ్బయ్య,లలో పాటు జిల్లాలోని ఆయా మండలాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత ములుగు జిల్లాగా మార్చాలి

జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం ములుగు జిల్లా కేంద్రం లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ములుగు జిల్లా పోలీసు ఆఫీసర్‌లకు ఎన్డీపీఎస్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎస్పీ నర్సింగరావు హాజరై అవగాహన కలిగించారు. ఈసాక్ష్య అప్లికేషన్, వి చారణలో దాని ఉపయోగం గురించి వివరించారు. అనంతరం విచారణ అధికారులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తాను అడగగానే ములుగు జిల్లాకు డీఎస్పీని పంపిన ఆంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్యకు కృతజ్ఞతలు తెలిపారు. చట్టంపై అవగాహన కల్పించిన డీఎస్పీని అభినందించారు. జిల్లాలో ఎన్డీపీఎస్ కేసుల విచారణలో నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, కేసులలో నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ములుగు డీఎస్పీ రవీందర్, డీసీఆర్బి డీఎస్పి కిషోర్ కుమార్,



ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ రమేశ్, సీఐలు శ్రీనివాస్, శంకర్, బి కుమార్, రవీందర్, ఎస్ఐలు వెంకటేశ్వరరావు, సతీష్, కమలాకర్, శ్రీకాంత్‌రెడ్డి, తాజుద్దీన్, టీవీఆర్ సూరి, రాజ్‌కుమార్, పేరూరు కృష్ణప్రసాద్, తిరుపతి, వెంకటేష్, డీసీఆర్బి ఎస్సై జగదీష్, రైటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబాల పోషాలు ఆశయాలు కొనసాగిద్దాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అంబాల పోశాలు ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పస్రా గ్రామంలో అంబాల పోశాలు సంతాప సభ పొదిళ్ళ చిట్టిబాబు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సూడి కృష్ణారెడ్డి హాజరై పోశాలు చేసిన పోరాటలను గుర్తు చేశారు. గ్రామంలో కూలి రేట్లు, ఇంటి స్థలం కోసం, పేద ప్రజల హక్కుల కోసం ఎనలేని పోరాటం చేశారని కొనియాడారు. ఎర్ర జెండా కోసం చివరి క్షణం వరకు పోరాడారని అన్నారు. పోశాలు స్పూర్తితో ప్రతి ఒక్కరు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పోషాలు ఆశయ సాధన కోసం శ్రమిద్దామని అన్నారు. భౌతికంగా పోషాలు లేకపోయినా పోశాలు ప్రతి ఒక్కరిలో నింపిన ఉద్యమ స్పూర్తితో ఆశయాలను సాధిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, ఎండీ దావుద్, రత్నం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్,మండల కార్యదర్శి సోమ మళ్ళారెడ్డి, గ్రామ కార్యదర్శి కడారి



నాగరాజు, ముమ్మడి ఉపేంద్రచారి, క్యాతం సూర్యానారాయణ, రెడ్డి పురుషోత్తంరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉప్పుతల కోటి, సీనియర్ నాయకులు కోలపాక పోశాలు, కుటుంబ సభ్యులు అంబాల మురళి, అంబాల బుజ్జిబాబు, శాఖ కార్యదర్శులు పల్లపు రాజు, జిట్టబోయిన రమేష్, మంచోజు బ్రమ్మచారి, మంచాల కవిత, శ్రీరామోజు సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.



పెట్రోల్ బంకుల నిర్మాణానికి తీర్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన జీసీసీ నూతన కార్యవర్గం సమావేశంలో జీసీసీ ఆధ్వర్యంలో రెండు పెట్రోల్ బంకుల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని తీర్మానం చేశారు. నూతనంగా ఎన్నికైన జీసీసీ డైరెక్టర్ల తొలి సమావేశం ఏటూరునాగారం ఐటిడిఏ జీసిసి డిఎం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. నూతనంగా నిత్యాసర వస్తువుల కోసం గిడ్డంగి నిర్మాణం, అటవీ ఉత్పత్తుల కొనుగోలు, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, డిఆర్ డిపోల మరమ్మతుల కోసం ప్రతి పాదనలు చేశారు. నూతన జీసిసి భవనం నిర్మాణం ప్రతిపాదన చేశారు. అంతకుముందు 24 నుండి 25 సంవత్సరాల వరకు జమ ఖర్చ నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీఎం ప్రతాపరెడ్డి మేనేజర్ దేవ్‌సింగ్, డైరెక్టర్లు కురుసం బుచ్చక్క మేకల శంకరమ్మ, రాములు, ఏవో సుప్రజా జ్యోతి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేటీపీపీ రీజనల్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గణపురం



మండలంలోని కేటీపీపీలో జెన్కో కమిటీ అధ్యక్షుడు మాధవరావు ఆధ్వర్యంలో గురువారం రీజనల్ కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సముద్రాల రాజు. సెక్రటరీగా అశోక్. సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జక్కుల రమేష్, కోశాధికారిగా వేణుగోపాల్‌రావును ఎన్నుకున్నారు. అనంతరం ఈ కమిటీ చీఫ్ ఇంజినీర్ సీహెచ్ ప్రకాష్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఈ శ్రీధర్, రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట నీలం ఐలేష్‌ను కలిసారు. ఈ సందర్భంగా రాష్ట్ర సెక్రటరీ శ్రీధర్ కేటీపీపీలో నెలకొన్న సమస్యలను చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. నూతనంగా ఎన్నికైన రీజ నల్ కమిటికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కట్ల సదయ్య, జిల్లా సెక్రటరీ మల్లేశం, రాష్ట్ర కార్యదర్శి పి ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు పల్లిలో పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సౌజన్యంతో గురువారం మండలంలో గుంటూరుపల్లి, తిరుమలాపూర్, గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ హాజరయ్యారు. మండల పరిషత్ వైద్యాధికారులు ఏడి వెంకన్న, డాక్టర్ అజయ్ పాల్గొని పశువుల రోగాలు, వాటి సంరక్షణ పట్ల పాడి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి రఫీ, డైరెక్టర్లు మెరుగు లక్ష్మి, భూక్య రాజునాయక్, మార్కెట్ కమిటీ సెక్రటరీ కనుక శేఖర్, పశు వైద్య సిబ్బంది, గోపాలమిత్ర లక్ష్మణ్, సుజాత, కరుణాకర్, సోని, మార్కెట్ కమిటీ సిబ్బంది రాజు, రైతులు పాల్గొన్నారు.

ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు : బీఆర్ఎస్

నవతెలంగాణ- ములుగు



ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ హామీలను అ మలు చేయాలని అడిగితే వారి గొంతు నొక్కుతున్నా రని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని జి ల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నా యక్ అన్నారు. గురువారం ములుగు పోలిస్ స్టేష న్‌లో అరెస్టు అయిన మాజీ సర్పంచులను ఆయన కలిసి మాట్లాడారు. గ్రామాల్లో సర్పంచులు ప్రజా పరిపాలన సౌలభ్యం కోసం పల్లె ప్రగతిలో భా గంగా చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు మాజీ సర్పంచులు పనులు చేస్తే నేటి ప్రభుత్వం బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కనీస సమాచారమైన ఇవ్వకుండా వారిని అర్ధరాత్రి ఇంట్లో నుండి తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం సరికాదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హా మీల ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగస్తులు,ఆశా వర్కర్లు, మాజీ సర్పంచులకు పెండింగ్ బకాయిలు చెల్లిం చాలన్నారు. లేదంటే ప్రజల తరపున ముం దు వరుసలో నిలబడి వారికి న్యాయం జరిగేదాకా అండగా ఉంటామని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు పవన్‌కుమార్, రాములు, తిరుపతి, రమేష్, తదితరులు ఉన్నారు.

అడ్మిషన్ కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ - ములుగు



ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చేరడానికి కళాశాల రూపొందించిన 2025-26 సంవత్సరానికి అడ్మి షన్ కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర గురువారం ఆవిష్కరించారు. కళాశాలలో అడ్మిషన్లు పెం చడానికి, కళాశాల అందిస్తున్న సౌకర్యాలను, గత సంవత్సరం కళాశాల విద్యార్థులు వివిధ ఉన్నత వి ద్య పోటీ పరీక్షల్లో సాధించిన విజయాలతో రూపొం దించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమా నికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి బాలయ్య, న్యాక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కవిత, కళాశాల అడ్మిషన్ కై దోస్త్ కన్వీనర్ డాక్టర్ జె శంకర్, దోస్త్ కమిటీ సభ్యురాలు అధ్యాపకు రాలు బి శిరీష పాల్గొన్నారు. కళాశాల అడ్మిషన్లు పెం చడానికి అందరం సమిష్టిగా కృషి చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

'రాజీవ్ యువ వికాసం'కు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మైనార్టీ నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ గురువారం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీ కమ్యూనిటీకి (ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు,క్రిస్ట్ యాన్) వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా ఆర్థిక పురోగతి పెంపొం దించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన 'రాజీవ్ యువ వికాసం పథకం' ప్రకటించిందన్నారు. జిల్లాలో అర్హత, ఆసక్తిగలవారు ఆన్‌లైన్ పోర్టల్ https:// tgobmmsnew.cgg.gov.in ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గత ఐదేళ్లలో మైనారిటీ కార్పొరేషన్/ప్రభుత్వంచేసబ్సిడీపొందిన వారుఅనర్హులుగా పేర్కొన్నారు.

మోర్ సూపర్ మార్కెట్ పై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) జనగామ పట్టణ కమిటీ

నవతెలంగాణ-జనగామ



గడువు ముగిసిన, నాణ్యతలేని వస్తువులను విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మోర్ సూపర్ మార్కెట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ లు డిమాండ్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని నెహ్రూ పార్క్ రోడ్డుకు గల మోర్ సూపర్ మార్కెట్ పై చర్యలు తీసుకుని నాణ్యమైన ఆహార పదార్థాలు వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్‌మార్కెట్లలో గడువు ముగిసిన తినుబండారాలు, వస్తువులను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. మోర్ సూపర్ మార్కెట్ విషయంలో అనేకసార్లు ఇదే పరిస్థితి ఎదురైందన్నారు. పట్టణంలోని అనేక సూపర్ మార్కెట్లలో నాణ్యతలేని, గడువు ముగిసిన వస్తువులను అమ్ముతున్నారన్నారు. ఈ విషయంపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ విషయమై స్పందించిన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ మున్సిపాలిటీ అధికారులతో సంయుక్తంగా సూపర్ మార్కెట్‌లోని అన్ని రకాల వస్తువులను తనిఖీ నిర్వహించి కాలపరిమితి ఉన్నవాటిని మాత్రమే అనుమతించి కాల పరిమితి చెల్లిన వాటిని తొలగిస్తామని తనిఖీ పూర్తి అయిపోయిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ప్రతీ కుటుంబానికి పని కల్పించడమే లక్ష్యం

నవతెలంగాణ-లింగాలఘణపురం



ఉపాధిహామీ పథకం జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి పని కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎంపిడిఓ జలంధర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నెల్లుట్లలో ఉపాధి హామీ పనులను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు కూలీ కనీసం రూ.300లు వచ్చేలా పని చేయాలని కోరారు. వేసవికి సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమచికిత్స కిట్టు అందుబాటులో ఉండాలని అన్నారు. ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధి కూలీలు ఉన్నారు.

ఎమ్మెల్యే చొరవతో తాగునీటి సమస్యకు పరిష్కారం

నవతెలంగాణ-పాలకుర్తి

త్రాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎల్లమ్మ గడ్డ తండావాసులు త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని గత కొంతకాలంగా కోరడంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుంది. తండాలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి ఆదేశించడంతో గురువారం మండలంలోని అయ్యంగారి పల్లి గ్రామ శివారు ఎల్లమ్మ గడ్డ తండాలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి బోరు వేయించారు. బోరుబావి నుండి నీరు పుష్కలంగా రావడంతో తండా వాసులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యకు ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ సంధ్య, ఏఈ నాగుల ప్రశాంతి, పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోతు రమేష్, తండావాసులు బిక్కు, బిచ్చం, శంకర్, రవి,భూక్య శీను, బానోతు చిన్న రమేష్, నాగన్న, నునావత్ లచ్చిరాం, దసరు, యాకు, రాములు,శీను, నెహ్రూ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి మాజీమంత్రి పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని బొమ్మెర గ్రామానికి చెందిన గీతా కార్మికుడు బెల్లంకొండ సోమయ్య ఇటీవలే విద్యుత్‌షాక్‌తో మృతిచెందగా గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మతి చెందగా, ఇరువురికి గాయాలయిన సంఘటన గురువారం మండలంలోని చాగల్లు సమీపాన జాతీయ ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. జాతీయ రహదారి డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన మొక్కలకు నీళ్లు పోస్తున్న వాటర్ ట్యాంకర్ ను అతివేగంగా వచ్చి వెనుక నుంచి ఢీ కొట్టగా వాచర్ బండ హరీష్(28) అనే వ్యక్తి వాహనాల మధ్య ఇరుక్కుని అక్కడిక్కడే మృతి చెందాడు. ట్యాంకర్ డ్రైవర్ రమేష్, లారీ డ్రైవర్ సిద్ధులుకు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. కాగా మతుని తండ్రి బండ స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా హరీష్ మరణంతో రాఘవాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కనకం రమేష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



స్టేషన్ ఘనపూర్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కనకం రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ అధికారిగా పసునూటి రమేష్ పర్యవేక్షించారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కె.రమేష్, ఉపాధ్యక్షుడిగా మునిగాల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ కే శన్మ కుమారి,మహిళా సంయుక్త కార్యదర్శిగా పర్వతి శ్రీలత, కోశా ధికారిగా సాల్మన్ రాజ్, లైబ్రరీ కార్యదర్శిగా అమరాజు శ్రీనివాస్, ఈసీ సభ్యులుగా గుర్రపు బాబు, మారపాక ప్రలక్ష్మణ్, తాడురి వనిత, సిద్దం శ్వేతలను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. న్యాయ వాదుల సంఘం నూతన అధ్యక్షుడుతో పాటు కార్యవర్గానికి న్యాయ వాదులు అభినందనలు తెలిపారు.

సోమన్న ఆలయంలో ఎమ్మెల్యే సతీమణి పూజలు

నవతెలంగాణ-పాలకుర్తి



మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సతీమణి దొంతి శాలినిరెడ్డి, కుమారుడు అభ్యుత్ రెడ్డి, కుమార్తె అనన్య రెడ్డిలు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకం,పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి రూ. 52,232 విరాళం అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి, ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

రాంపూర్ డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలి

శాసనసభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శాసనసభలో ప్రస్తావించారు. మడికొండ డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల సుమారు 10గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సాయంకాల వేళ డంపింగ్ యార్డు నుండి విలువడే పొగ వల్ల ప్రజలు ఊపిరి తీసుకోలేని పరిస్థితి నెలకొందని వివరించారు. గతంలో వరంగల్, కరీంనగర్, హుజురాబాద్, పరకాల పట్టణాలకు ఉపయోగపడే విధంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని అధికారులకు సూచించినట్లు గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు డంపింగ్ యార్డ్ తరలింపు విషయంలో ఎలాంటి పురోగతి లేదని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రయత్నించినా ఫలితం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు అందరూ ముఖ్యమంత్రిని కలిసి డంపింగ్ యార్డ్ సమస్యను వివరించినట్లు తెలిపారు. వరంగల్ నగర ప్రజల ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని వీలైనంత తొందరగా డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా సంబంధిత శాఖ మంత్రి గారు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి శాసనసభలో కోరారు.

రైతాంగాన్ని విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్
- సీపీఐ(ఎం) చేపట్టిన సర్వేలో పలు సమస్యల వెల్లడి
- రైతాంగ పోరాటాల ద్వారానే రైతుల సమస్యలు పరిష్కారం
- పథకాల అమలు, రైతు సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు ఉధృతం



నవతెలంగాణ-జఫర్‌గడ్

రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై దష్టి పెట్టాలని, రైతాంగ పోరాటాల ద్వారానే రైతుల సమస్యలు, వ్యవసాయ రంగ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ అన్నారు. గురువారం రామాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించి మండలంలోని అన్ని గ్రామాల్లో పేరుకుపోయిన పలు సమస్యలు పరిష్కరించాలని, ఎండిన పంటలకు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని తహసిల్దార్ శంకరయ్యకు వినతి పత్రంఅందజేశారు. అనంతరం ఎండి.అబ్బాస్ మాట్లాడుతూ దేశంలో నూటికి 70 శాతం మంది రైతులు వ్యవసాయ మీద ఆధారపడే ఉన్నారని వారికి సరియైన సదుపాయాలు కల్పించకపోవడంతోపండించిన పంటకు గిట్టుబాటు ధరరాక రైతులు దిగులు చెందుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను విస్మరించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచదేశాల్లో వ్యవసాయ రంగానికి సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తుంటే, మోడీ ప్రభుత్వం మాత్రం సబ్సిడీలు ఇవ్వకుండా అంబానీ, ఆదానిలాంటి కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతున్నారని, వేలాది ఎకరాలు ప్రైవేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం సాగునీటి కోసం ఏ ఒక్క ప్రాజెక్టును కూడా సంపూర్ణంగా నిర్మించలేకపోయాని ఎద్దేవా చేశారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల రుణ మాఫీ సంపూర్ణంగా చేయకుండా రుణమాఫీ పూర్తయిందని అసెంబ్లీలో ప్రకటించడం మోసపూరిత చర్య అన్నారు. తెలంగాణలోనే జనగామ జిల్లాలో జఫర్‌గడ్ మండలంలో భూగర్భ జలాలు అడుగంటి రైతుల పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. ప్రతి పంటకు ఎకరానికి నష్టపరిహారం రూ.50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. ఆరు గ్యారెంటీల పథక అమలుపైన, స్థానిక సమస్యల పైన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, వరంగల్ డిక్లరేషన్ లో చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి గద్దెనెక్కి ఏడాదిన్నర నడుస్తున్న సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వివరించడం ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతుందన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను పూర్తిగా సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, నేడు వందల మందితో జరిగిన ధర్నా, భవిష్యత్తులో వేల మందితో జరిపేందుకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరంతో డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ శంకరయ్యకు అందజేయగా తన పరిధిలో సమస్యలను పరిష్కరిస్తానని, మిగిలిన సమస్యలన్నీ రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తిరాజు, రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, రాపర్తి రజిత, నల్ల తీగల శ్రీనివాస్, నక్కయాకయ్య ముక్కెర రాజు, అజయ్, రాములు, రమేష్, రాజు, నరేష్, వెంకటమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

జనగామ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జనగామ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు జనగామ పట్టణంలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం జనగామ ఆర్డీవో గోపి కష్ణకి అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన కనుకరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా 16 నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. నీళ్లు లేక పంటలు ఎండిపోయిన రైతులకు ఎగరాకు రూ. 50వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. దేవాదుల కాలువ ద్వారా చెరువులు కుంటలు నింపాలని లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతంచేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రి హాలియా, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, ఎండి.అజారుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్నవెంకటమల్లయ్య, బొట్ల శ్రావణ్, మంగ వీరయ్య, బూడిది ప్రశాంత్, పాముకుంట్ల చందు, పాము శ్రీకాంత్, నాయకులు సుమ, సౌందర్య, ధరావత్ మహేందర్, మున్సిపట్ల జయ, మల్లేష్ రాజ్, సుధాకర్, ఉపేందర్, ఎర్ర అనిత, కమల, ఆనంద్, సంపత్, హరీష్, వసంత, అనిత, పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ ఘనపూర్ : ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. గురువారం నియోజకవర్గకేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ తో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, పలు డిమాండ్లతో కూడిన వినతిని స్థానిక తహసిల్దార్ కు అందజేశారు. ఈసందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా 16 నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని అన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వకపోవడం, కొత్త పెన్షన్లు, నిరుపేదలకు ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్థానిక సమస్యలైనటువంటి డ్రైనేజీ వ్యవస్థ, వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బంది ఏర్పడిందని, రైతుల వరి పొలాలు ఎండిపోతున్నాయని, నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేల రూపాయలను పంట నష్టపరిహారం అందించాలన్నారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని, లేనిపక్షంలో సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కొడెపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు చిలుముల్ల భాస్కర్, మంద మహేందర్, నాయకులు పోలాసు కిష్టయ్య, దాసరి కొమురయ్య, లింగన బోయిన కుమారస్వామి, పోలాసు పద్మాకర్, పి సాంబయ్య, కుంట రాజు, కాసు కుమార్, బొంకూరి సురేష్, పగిడిపల్లి మల్లేష్, కలకోటి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గురువారం పాలకుర్తి నియోజకవర్గంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని స్థానిక తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా చేసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, మూస్కు ఇంద్రారెడ్డి, నాయకులు నక్క రమేష్, వేల్పుల కొమురయ్య, సోమ నరసయ్య, ఒగ్గుల కొమురయ్య, ఎల్లయ్య, చెరి పెల్లి కొమురయ్య ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : ఎండిన పంట పొలాలకు ప్రభుత్వం నుండి ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం అందించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలం కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్ లతో కూడిన వినతిపత్రం తహశీల్దార్ రవీందర్ కు అందజేశారు. గోసంగి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు తూటి దేవదానం మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు నుండి మండలంలో ఉన్న చెరువులు, కుంటలకు నీరు అందించకపోవడం వలన యాసంగి పంట నీరు లేక వరి పంటలు ఎండిపోయిన ఇప్పటికి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం దాటిందని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు. ఇప్పటివరకు రైతులకు రుణమాఫీని మాఫీ చేయలేదు అర్హులైన వారికి రేషన్ కార్డులను మంజూరు చేయలేదని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మబ్బు ఉప్పలయ్య, రాపోలు సమ్మయ్య, కడారి శ్రీను, సిరిగిరి కిష్టయ్య, ముగ్గు పోచయ్య, సాదుల కళమ్మ, చింత ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించి ఆరు గ్యారంటీలను వెంటనే అమలుచేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం తహసిల్దార్‌కి అందించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండవెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, మిన్నలపురం ఎల్లయ్య, బైరగోని బలరాములు, ఇంజ ఎల్లయ్య, గోలకొండ ఈదమ్మ, శ్రీపతి మల్లయ్య, కుడుదల సిద్దయ్య, జేరిపోతుల జగన్, పగటిపల్లి పరుశరాములు, బత్తులచంద్రయ్య, కట్ట రవి, రామగళ్ళ మల్లేష్, నీల మణెమ్మ మల్లం అంజమ్మ కడప లక్ష్మి, బూరెల దుర్గమ్మ, మోత్కూరు ఎల్లమ్మ, గడ్డల ఎల్లవ్వ, గంగగరమైన బుచ్చమ్మ, బండ పోచమ్మ, పాకాల కవిత, ఎల్లమ్మ వద్ది మీనమ్మ తదితరులు పాల్గొన్నారు.



- జఫర్‌గడ్‌లో...



- జనగామలో...



- స్టేషన్‌ఘన్‌పూర్‌లో...



- పాలకుర్తిలో...



- లింగాలఘనపురంలో...



- బచ్చన్నపేటలో...

పునరుత్పాదక శక్తి వనరుల వినియోగంతో భవిష్యత్తుకు మార్గం సుగమం





మైక్రో-గ్రిడ్ సౌర ప్రాజెక్టును ప్రారంభించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-జనగామ

పునరుత్పాదక శక్తి వనరుల వినియోగంతో పచ్చని భవిష్యత్తుకు మార్గం సుగమం అవుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వానాబాషా షేక్ అన్నారు. గురువారం జనగామ మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ ఆధ్వర్యంలో మైక్రో - గ్రిడ్ సౌర ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ సహకారంతో సేల్స్‌ఫోర్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ చేయూతతో రూ. 1.20 కోట్లతో ఈ గ్రామంలో 100 ఇళ్లకు సౌర ప్యానెల్‌లు, అలాగే 100 సౌర వీధి దీపాలు, పాఠశాలలో కూడా పదిసౌర ప్యానెల్‌లను అమర్చారని తెలిపారు. మరిన్ని గ్రామాలను దత్తత తీసుకొని, సౌర ప్రాజెక్టును చేపడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని కోరారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద గహాలకు కనెక్షన్ తీసుకోవచ్చని, బ్యాంకు రుణ సదుపాయం ఉందని, రాయితీ కూడా వీటికి లభిస్తుందని, అలాగే గ్రామాల్లో, పాఠశాలలో, పొలాల వద్ద కూడా ఈ సౌర ప్లాంట్ లను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ఈ ప్రాజెక్టు ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా పునరుత్పాదక శక్తి వనరుల వినియోగంతో పచ్చని భవిష్యత్తుకు దోహదపడుతుందని వెల్లడించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులు రూపొందించిన సౌర శక్తి ప్రాజెక్టు నమూనాను కలెక్టర్ వీక్షించి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

అంతకుముందు యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ సహకారంతో సేల్స్ ఫోర్స్ సాఫ్ట్ వేర్ కంపెనీ చేయూతతో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ వీరాంజని, యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ సభ్యులు శైలేష్, సాయి, రాజు, చంద్రశేఖర్, సేల్స్ ఫోర్స్ సాఫ్ట్ వేర్ కంపెనీ సభ్యులు సంకేత్, కిరణ్, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కాపాడాలని వినతి

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు చర్యలు చేపట్టాలని భూ పోరాట పరిరక్షణ సమితి సభ్యులు తహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్‌ను గురువారం కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా భూ పోరాట పరిరక్షణ సమితి సభ్యులు అనపర్తి కిరణ్, సోమారపు సురేందర్, సదరపు సాయి కష్ణ మాట్లాడుతూ గ్రామంలో గల 772 సర్వే నెంబర్ లో 10.25 గుంటల భూమి ఉండేదని తెలిపారు. సుమారు 7 ఎకరాల భూమిలో గతంలో ఇళ్ల స్థలాలు నిర్మించుకున్నారని, మిగిలిన ప్రభుత్వ భూమిని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను కోరారు. స్పందించిన తహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ 772 సర్వే నెంబర్ లో 10.25 గుంటల భూమి ఉండేది వాస్తవమేనని తెలిపారు. భూమిని సర్వే చేయించి ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూమిని విక్రయించినా, కొనుగోలు చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వావిలాల భూ పోరాట పరిరక్షణ సమితి చేస్తున్న పోరాటానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్నలు సంఘీభావం తెలిపి సమస్యను పరిష్కరించి, ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట పరిరక్షణ సమితి సభ్యులు అనపర్తి తరుణ్, సన్నీ, శోభన్ లతోపాటు యువకులు పాల్గొన్నారు.

ఆస్తిపన్నుకు వన్‌టైమ్ సెటిల్మెంట్ పథకం

- పన్ను వడ్డీ బకాయిలపై ప్రభుత్వం 90 శాతం రాయితీ
- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



తెలంగాణ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని పట్టణ,స్థానిక సంస్థలకు ఆస్తి పన్నుపై 90% బకాయి వడ్డీని మాఫీ చేసే వన్ టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తి పన్ను పై వన్ టైమ్ సెటిల్‌మెంట్ చేసుకునే అవకాశం మార్చి 31 వరకు మాత్రమే ఉందని, వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద ఆస్తి పన్ను చెల్లించే వారికి పన్ను వడ్డీ బకాయిలపై ప్రభుత్వం 90 శాతం రాయితీ వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆస్తి పన్నును వడ్డీ బకాయిలతో చెల్లించినవారికి వచ్చే ఆర్థిక సంవత్సరానికి సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎల్ ఆర్ ఎస్ కి సంబంధించి గ్రామ పంచాయతీ పరిధిలో 35,615 దరఖాస్తుల్లో 3713 మంది రుసుము చెల్లించారని, జనగామ, ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో 22553 దరఖాస్తుల్లో 1013 మంది రుసుం చెల్లించారని, జనగామ పరిధిలోని కూడా కి సంబంధించి 3241 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 341 మంది రుసుము చెల్లించారని, ఇప్పటివరకు దాదాపు 640 మందికి ప్రొసీడింగ్ లను జారీ చేశామని, మిగతావారికి కూడా త్వరగా ప్రొసీడింగ్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు ఎల్ ఆర్ ఎస్ రుసుము పైన 25 శాతం ఉన్న రాయితీ కూడా మరో 4 రోజుల్లో ముగియనుందని, ఈ అవకాశాన్ని కూడా దరఖాస్తు దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు పాలకుర్తిలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-పాలకుర్తి

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు శుక్రవారం పాలకుర్తిలో గల బషారత్ గార్డెన్ లో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశామని తహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో గల బషారత్ గార్డెన్ లో ఇఫ్తార్ విందు వేడుకలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

ఎక్సైజ్ వాహనాల వేలం

రూ.2లక్షల90వేల ఆదాయం

నవతెలంగాణ-గూడూరు

గూడూరు ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన వాహనాల వేలం పాటలో ప్రభుత్వానికి రెండు లక్షల90వేల ఆదాయం వచ్చినట్లు సిఐ బిక్షపతి తెలిపారు మహబూబాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, బి కిరణ్ ఆధ్వర్యంలో వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించినట్టు తెలి పారు. కార్యక్రమంలో గూడూరు, చెన్నారావు పెట్, నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాద్ కి చెందిన సుమారు 60 మంది వ్యక్తులు పాల్గొని బహిరంగ వేలంలో పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఎస్సై రాజేశ్వరి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



చలో మానుకోట కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు లాకావత్ రామచందర్ నాయక్ గూడూరు అంబేద్కర్ సెంటర్ లో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ ఆధ్వర్యంలో నెల 29న చలో మాను కోట సంబంధించిన కం పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్ జిల్లా అధ్యక్షులు కూడా రమేష్ నాయక్‌లు మాట్లాడారు. మంత్రి వర్గ విస్తరణలో లంబాడి సామాజికవర్గం ఎమ్మెల్యేలలో ఒక మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖీర్యా నాయక్, చందూలాల్ నాయక్, వాలియా నాయక్, మంగ్యా నాయక్, లాలూ నాయక్, కొమ్మలు నాయక్, శ్రీను నాయక్, విజయ్ నాయక్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు



సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని చిల్లంచర్ల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల సైన్స్ ల్యాబ్, భవన నిర్మాణ పనులను గురువారం ప్రారంభించినట్లు మాజీ సర్పంచ్ నూర్జహాన్ సత్తార్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మురారి యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా సైన్స్ ల్యాబ్ కి ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు కవిత, గ్రామ పెద్దలు బట్టు సత్తయ్య, కొంపెల్లి మల్లయ్య ,పిట్టల ధనుంజయ, దూడపాక బుచ్చయ్య, యువ నాయకులు దగ్గుల అనిల్ , ఎండి సిరాజు ,బట్టు మహేష్, సురేష్, సోమారపు వెంకన్న, చెన్నబోయిన లక్ష్మయ్య చెన్నబోయిన వెంకన్నమురారి మహేష్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవీంద్ర కుమార్, రాయిపెల్లి యాకయ్య, భాస్కర్, రహీమున్నీసా, శాంసంగ్ సుధాకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



మాజీ సర్పంచులు ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని వివిధ గ్రామాల్లో పేరుకుపోయిన పెండింగు బిల్లులను చెల్లించాలని మాజీ సర్పంచులు చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో మండలంలోని మాజీ సర్పంచులను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాభివృద్ధి కోసం వివిధ రకాల పనులు చేసి అప్పుల పాలై ఇబ్బందులు పడుతున్నామని పెండింగ్ బిల్లుల కోసం చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పిలుపునివ్వడంతో స్థానిక పోలీసులు అరెస్టు చేసి మమ్ములను ఆపారని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేసి మమ్ములను ఆదుకోవాలని సర్పంచ్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శీలం లింగన్న గౌడ్ కడెం యాకయ్య, జాటోత్ రమేష్, చెట్టుపల్లి సోమయ్య పాల్గొన్నారు.



గూడూరు : చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని ఉన్నందున ముందస్తుగా మండలం లోని పలు గ్రామాల మాజీ సర్పంచ్లను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి గూడూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు.గత ప్రభుత్వంలో గ్రామాల అభివద్ధి కొరకు సొంత డబ్బుతో గ్రామాన్ని అభివద్ధి చేయడం కోసం లక్షల రూపాయలు వెచ్చించి అప్పుల పాలయ్యామని, మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కూడా చెల్లించకపోవడం సరికాదని మాజీ సర్పంచులు ముందస్తుగా అరెస్టు చేసిన వారిలో మాజీ సర్పంచులు నునావత్ రమేష్, మూక్క లక్ష్మణరావు, బాలు, మంగీలాల్, కట్ల భవాని విష్ణు, రాజు, ఉన్నారు

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

మండల ప్రత్యేక అధికారి జీనుగు మరియన్న

నవతెలంగాణ-నెల్లికుదురు

వసతి గృహాలలో మెనూ ప్రకారం తాజా, నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు, పదవ తరగతి లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. గురువారం మండలంలో వున్న అన్ని వసతి గృహాలను తనిఖీ చేసే కార్యక్రమాన్ని తాహసిల్దారు కోడి చింతల రాజు, ఎంపీడీవో బాలరాజుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలలో తనిఖీ చేసి విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. తాజా కూరగాయలు, మంచి ఆహార పదార్థాలు ఇవ్వాలని అన్నారు. వసతి గృహాలలో పెరటి తోటల కూరగాయల పెంపకం (కిచెన్ గార్డెనింగ్) చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ కె.రాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాలరాజు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పాఠశాలలకు వంట పాత్రల పంపిణీ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు పీఎం పోషన్ పథకం ద్వారా పలు సమగ్రిలను గురువారం మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి రవికుమార్ అందజేశారు. పంపిణీలో భాగంగా అన్నం వండే పాత్రలు, కూరలు వండే పాత్రలు, వంట పదార్థాలు విలువచేసే స్టీల్ బాక్సులు, స్టీల్ బకెట్లు, గరిటలు, స్టీలు బేసిన్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రవికుమార్ మాట్లాడారు. వంట పాత్రల ప్రభుత్వం సరఫరా చేయడం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వంట కార్మికులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది సుధాకర్, సంపత్, వెంకట్రాం, ఉమేష్ సిఆర్పిలు రవికుమార్, నరేష్, శోభన్ రెడ్డి, భావుసింగ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు



కొత్తగూడ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు మండల విద్యా వనరుల కార్యాలయంలో మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో వంట పాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పిల్లలకు సుచీ శుభ్రత పాటిస్తూ నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులతో పాటు సంబంధిత ప్రధానోపాధ్యాయులు లలిత, అరుణ, సీవో సరిత, ఐఈఆర్పి జమున, శ్రీనివాస్, సీఆర్పిలు ఉపేందర్, అశోక్, మోహన్, వెంకన్న యుపిఎస్ హెచ్ఎం గుమ్మడి లలిత, పి ఎస్ హెచ్ఎం కోడెం అరుణ పాల్గొన్నారు.

తెలుగు మాస్టర్ చంద్ర ప్రకాష్‌కు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



మండలంలోని హరిపిరాల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు బోధిస్తున్న తండాల చంద్ర ప్రకాష్ గౌడ్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని గురువారం పాఠశాల ఆవరణంలో హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు మాస్టర్ చంద్ర ప్రకాష్ - శోభారాణి దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు చంద్ర ప్రకాష్ తన సర్వీస్‌లో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాడని కొనియాడారు.తెలుగు మాస్టర్ చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వత్తి ఎంతో గౌరవప్రదమైందని, ఈ వత్తిలో విద్యార్థులకు సేవలందించి పదవీ విరమణ పొందుతుండటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం చంద్ర ప్రకాష్-శోభారాణి దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ, బంధుమిత్రులు, విద్యార్థులు శాలువాలు, మేమొంటో, పూలదండలతో ఘనంగా సన్మానించారు.

కుల వివక్షత రూపాలపై ప్రతిఘటన పోరాటాలు

-కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి

ఏప్రిల్ 5 నుండి 30 వరకు జన జాతర సభలు

నవతెలంగాణ-మరిపెడ



జిల్లాలో వివిధ ప్రాంతాలలో కులం పేరుతో వివక్షతకు గురిచేస్తూ అవమానాలకు గురవుతున్న వారందరూ వివక్షత రపాలపై ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడ్డేల రామ్మూర్తి అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని కెవిపిఎస్ మండల విస్తతస్థాయి సమావేశం బాణాల ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి రామ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రణయ్ హత్య కేసులో ముద్దాయిలకు శిక్షపడే వరకు కెవిపిఎస్ పోరాడిందని, ఇప్పటికైనా కుల వివక్షతకు గురవుతున్న వారు మేల్కోవాలని పిలుపునిచ్చారు. వారందరికీ కెవిపిఎస్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్రంలో 64 లక్షల జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఏ బి సి గ్రూపులుగా విడగొట్టిన ప్రభుత్వం, పెరిగిన దళిత జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెంచలేదన్నారు. గత ఏడాది క్రిందట చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామని 12 లక్షల రూపాయలు అంబేద్కర్ అభయహస్తం కింద కేటాయిస్తామన్న మాటకు ఈ బడ్జెట్ లో నయా పైస కేటాయించలేదని విమర్శించారు. మూడు కార్పొరేషన్లుగా విడగొట్టి దళితుల యొక్క మౌలిక అభివద్ధికి కషి చేస్తామన్న మాట నీటి మూటగా మిగిలిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 15 మాసాలు గడిచినప్పటికీ దళిత అభివద్ధి శాఖకు ఎందుకు మంత్రిని నియమించలేదో రాష్ట్ర ప్రభుత్వం దళిత సమాజానికి సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో దళితులు అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీల బకాయి పెండింగ్లో ఉండటం సరికాదన్నారు. ఏప్రిల్ 5 నుండి 30 వరకు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన జాతర్ల సభలు కెవిపిఎస్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సామాజిక ఉద్యమకారులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థి యువకులు మేధావులు పాల్గొనాలని కోరారు.సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చన్న, సీనియర్ నాయకులు పాల్వాయి దుర్గయ్య, గౌరవ అధ్యక్షులు మల్లెపంగు విజయ్ ,మండల నాయకులు వడ్లకొండ గంగరాజు, జినక అరుణ అశోక్, గంగుల వెంకటేష్, పత్తిపాటి వినయ్, చింత వెంకటేష్, నందిపాటి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

లునావాత్ గిరిజన డిమాండ్

నవతెలంగాణ -మరిపెడ

లునావత్ తండాలో పట్టా భూమి దారుడు లోనావత్ రెడ్డిపై అన్యాయంగా దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని లోనావత్ తండ గిరిజనులు ప్రభుత్వాన్ని కోరారు. మరిపెడ మండలం లూనావత్ తండాలో విలేకరులతో లునావత్ సకు, బుజ్జి బద్రు, సునీత యాకుబ్, ఉమాపతి బిక్షం, ఈరి, మురళి కష్ణ, యాకూబ్, సంతోషులు మాట్లాడుతూ సర్వే నెంబరు 251/3/4 లో వారసత్వ హక్కు కింద 30 గుంటల లూనావత్ రెడ్డి పేరున పట్టా భూమి మాకు ఉందన్నారు. మా తండకు చెందిన కొంతమంది ఖాళీ స్థలంలో గడ్డివాములు పెట్టుకున్నారన్నారు. ఈ మధ్యకాలంలో ఖాళీ స్థలాన్ని స్లాట్ బుక్ చేసుకుని పట్టా చేసుకోవాలని లునావత్ సుక్య అతను అనుచరులు ప్రయత్నించినట్లు తెలిపారు. దానిని మేము అడ్డగించి ఆపినందుకు మాపై కక్షగట్టి దాడులకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం



చేశారు. దాని చుట్టూ ముళ్లకంచ కడుతుండగాఅట్టి భూమి మీది కాదని నాదేనంటూ దౌర్జన్యంగా దాడి చేసినట్లు వారు ఆరోపించారు. ఇదే భూమిని గతంలో రెవెన్యూ పోలీస్ అధికారులు వచ్చి సర్వే చేసి ఆధారాలు చూపెట్టి హద్దులు పెట్టారన్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి భూమిని దౌర్జన్యంగా కబ్జా చేయడమే కాకుండా మాపై అన్యాయంగా దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.



దాడి కేసులో విచారణ : ఎస్సై సంతోష్ కుమార్

మండలంలోని లునావత్ తండాలో ఖాళీ స్థలం భూమీ పంచాయతీలో ఒకరినొకరు దాడులు చేసుకోగా పోలీస్ శాఖ విచారణ చేపట్టింది. గురువారం ఈ మేరకు ఎస్ఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. గత కొన్ని సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న భూమి పంచాయతీ కోర్టులో నడుస్తుండగా ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవద్దని కౌన్సిలింగ్ ఇచ్చారు. తండలో ప్రశాంత వాతావరణాన్ని ఘర్షణ వాతావరణంగా మార్చవద్దని హెచ్చరించారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ప్రణాళికలు

- ఎన్పీడీసీఎల్ జిల్లా సూపర్డెంట్ నరేష్

నవతెలంగాణ-తొర్రూరు

రానున్న వేసవికాలం, ఖరీఫ్, రబీ, వ్యవసాయ, గృహ అవసరాలకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని ఎన్పీడీసీఎల్ జిల్లా సూపరిండెంట్ నరేష్, ట్రాన్స్కో సూపరిండెంట్ ఇంజనీర్ బి రవీంద్ర అన్నారు. గురువారం ఎన్పీడీసీఎల్, ట్రాన్స్కో, సూపరింటెండెంట్ ఇంజనీర్ల ఉమ్మడి సమన్వయ సమావేశం స్థానిక విద్యుత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వేసవికాలం మరియు ఖరీఫ్, రబీ సీజన్లలో గృహ, వాణిజ్య, పరిశ్రమలు,



వ్యవసాయ వినియోగదారులందరికీ ఎలాంటి అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం కొరకు కావలసిన ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వడ్డే కొత్తపల్లి 220 కె.వి సబ్ స్టేషన్, డోర్నకల్ 132 కె.వి సబ్ స్టేషన్, పెద్ద నాగారం 132 కె.వి సబ్ స్టేషన్లలో పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంపుతో పాటు 132 కె.వి అయ్యగారి పల్లి సబ్ స్టేషన్ నుంచి డోర్నకల్ మరియు నెల్లికుదురు సబ్ స్టేషన్లకు డబుల్ సర్క్యూట్ లైన్ ఏర్పాటు మరియు పెద్ద నాగారం సబ్ స్టేషన్ లో అదనపు విసిబి ఏర్పాటు చేయాలని, ఈ దిశగా అనుమతుల మంజూరు కోసం అంచనాలను సమర్పించాలని నిర్ణయించామన్నారు. ఈ సమావేశంలో ట్రాన్స్కో డివిజనల్ ఇంజనీర్ కె శ్రీనివాసరావు, తొర్రూరు డివిజనల్ ఇంజనీర్ జి మధుసూదన్, మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీర్ పి. విజయ్ కుమార్, ఏ డి ఈ లు, ఏఈ లు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతతోనే ప్రపంచశాంతి

నవతెలంగాణ-మహబూబాబాద్

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జాతీయ సమైక్యత సంఘటన్ ఆధ్వర్యంలో గురువారం సంఘటన్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్ మతసామరస్య రక్షాబంధన్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంతంలోని మసీదులో ముస్లిం సోదరులకు రాఖీలు కట్టి మతసామరస్యాన్ని చాటారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ అశోక్ మాట్లాడుతూ 2015లో మాజీ రాష్ట్రపతి, మహారాష్ట్రలోని జల్గాం నివాసి ప్రతిభా దేవి సింగ్ పాటిల్ ప్రారంభించిన జాతీయ సమైక్యత సంఘటన్ సంస్థ ప్రతి సంవత్సరం వివిధ కులమతాల పండుగల సందర్భంలో ఒక మతానికి ఇంకో మతం రక్షణ అనే నినాదంతో మతసామరస్య రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు, ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పండ్ల వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత షేక్ సుభాని, ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ జిల్లా నాయకులు



మహమ్మద్ వహీద్, అమీర్, షేక్ మహబూబ్, జాకీర్, భాష, ఇమాంపాషా, నయీమ్, అక్బర్, హుస్సేన్, జానీ మియా లతోపాటు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పరికిపండ్ల సహజ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మతిపై విచారణ చేయాలి

నవతెలంగాణ-మరిపెడ

పాస్టర్ పగడాల ప్రవీణ్ మతి క్రైస్తవ లోకానికి తీరని లోటనీ, ఆయన మతిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని క్రైస్తవ మత పెద్దలు ఉప్పల జాషువా వెంకటేశ్వర్లు కోరారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో మరిపెడ మండలం పరిధిలోని పాస్టర్లు క్రైస్తవ సోదరులతో కలిసి ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి పై పాస్టర్ ప్రవీణ్ కు నివాళులర్పించి, ఆయన మృతి మిస్టరీపై విచారణ చేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవ మత పెద్దలు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మతి సాధారణ ప్రమాదంలా కనిపించడం లేదని, హెల్మెట్ ధరించిన మృతి చెందడం నమ్మశక్యంగా లేదని, కావాలనే కొందరు దాడి చేసి హత్య చేసి, ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు కనిపిస్తుందని ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చి లౌకిక దేశంగా చాటి చెప్పాలన్నారు. లేని పక్షంలో దీనిని ప్రభుత్వ హత్యగా భావిస్తామని అన్నారు. ఈ నిరసనలో మండల ప్రెసిడెంట్ ఎస్ దావీదు, వైస్ ప్రెసిడెంట్ ఐ దేవరాజు, జనరల్ సెక్రెటరీ దేవ సహాయం, జాయింట్ సెక్రెటరీ కె ఉపేంద్ర పాల్, ట్రెజరర్ డి రాజేష్, సలహాదారులు ఈ భాస్కర్,సిహెచ్ రామాచారి, ఉప్పల జాషువా, పాస్టర్ ఆర్ మహేందర్, మిఖాయేల్, ఎస్ మత్తయ్య, ఎల్ సామ్యూల్,జె మోహన్, సిహెచ్ స్వర్ణక్క,కే జీవన్, పాస్టర్ ఇస్సాకు, తదితరులు పాల్గొన్నారు.



తొర్రూరు : పాస్టర్లపై జరుగుతున్న దాడులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని తొర్రూరు డివిజన్ మరియు తోరూర్ పాస్టర్లు ప్రభుత్వాలకు విన్నవించారు. గురువారం తోరూరు పట్టణ కేంద్రంలోని బిలీవర్స్ చర్చ్ లో ప్రార్థన ముగించుకున్న తర్వాత క్రైస్తవ పాస్టర్ లందరూ కలిసి పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సంతాపం, శాంతియుత నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు రెవరెండ్ నిరీక్షణ రావు ,పాస్టర్ బి, కష్ణమోహన్, పాస్టర్ జాన్సన్, పాస్టర్ అబ్రహం ,నెల్లికుదురు మండల పాస్టర్ రాజేందర్ ప్రసాద్ లు మాట్లాడారు. నిరసనలో తొరూరు అన్ని డినామినేషన్ పాస్టర్లు, డివిజన్లో ఉన్న అన్ని మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.



ఆర్వోబీ పనులను పూర్తి చేయాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని రైల్వే ఉపసేషన్ మాస్టర్,శివకుమార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ మూడవ రైల్వే లైన్ పనులలో భాగంగా రైల్వే అండర్ బ్రిడ్జిని మూసివేశారు. అంబేద్కర్ సెంటర్ నుండి అమరవీరుల స్థూపం వైపు రావాలన్నా ఇటు నుండి అటు పోవాలన్నా ప్రజలు, ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రజల సౌకర్యార్థం ఇప్పుడున్న అండర్ బ్రిడ్జి పక్కనే నూతనంగా అండర్ బ్రిడ్జిని నిర్మించాలని ,లేనిచో రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గతంలో కేసముద్రం రైల్వే స్టేషన్‌లో ఆల్టింగ్ ఉన్న రైళ్లను మళ్లీ కేసముద్రం రైల్వే స్టేషన్లో హాల్టింగ్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్ జల్లే జయరాజు వేల్పుగొండ సావిత్ర గుగులోతు కేశ్యా నాయక్ సోమారపు ఎల్లయ్య మరియు బొల్లెద్దు పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ ఉద్యమ నేత అప్పారి వెంకటస్వామికి ఘన నివాళి

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

నవతెలంగాణ-తొర్రూరు

ఉపాధ్యాయ ఉద్యమ నేత యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి 24వ వర్ధంతి, భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ తొరూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో గురువారం ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి నాగ మల్లయ్యతో కలిసి మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి తన 16 ఏండ్లు సర్వీసు ఉండగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేసి ఒక చారిత్రక అవసరం కోసం 1974లో ఏపీయూటిఎఫ్‌ను స్థాపించి 25ఏండ్ల పాటు వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడని, అన్ని యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘాన్ని బలోపేతం చేశారన్నారు. భగత్ సింగ్ భారత ప్రజల కోసం స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ అధికారిని హతమార్చి తన 23వ ఏటనే ఉరికొయ్యను ముద్దాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ బిక్షపతి, సీనియర్ నాయకులు నారాయణ, వివిధ మండలాల బాధ్యులు చైతన్య, మహేష్, పార్వతి రాథోడ్, యు వెంకటేశ్వర్లు, వంశీకష్ణ, జనార్ధన్ ,శేఖర్, యాకయ్య దర్గయ్య జి వెంకటేశ్వర్లు, అనిల్ ,రమేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



ఆయిల్‌పామ్‌లో నల్లకొమ్ము పురుగు నివారణ చర్యలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆయిల్ ఫామ్ తోటలో నల్ల కొమ్ము పురుగు నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉద్యమన అధికారి జినుగు మరియన్న అన్నారు. గురువారం మండలంలోని మాటేడు పలు గ్రామాలలో సాగులో ఉన్న ఆయిల్ పామ్ తోటలను జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు పరిశీలించారు. ప్రస్తుతం తోటలకు నల్ల కొమ్ము పురుగు (రైనోసిరస్ బీటిల్) ఆశించే అవకాశం ఉన్నందున రైతులు నల్ల కొమ్ము పురుగు (రైనోసిరస్ బీటిల్) ఆశించకుండా తగు చర్యలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నల్ల కొమ్ము పురుగు నివారణకు రైతులు తీసుకోవాల్సిన చర్యలు నల్ల కొమ్ము పురుగు నుండి ఎప్పటికప్పుడు మొక్కలను కాపాడుకోవాలని,లేత తోటల్లోని మొక్కలకు 20 గ్రాముల ఫోరేట్ గుళికలను మొవ్వ భాగంలో పెట్టాలని, కాపు కాసే తోటలలో లింగాకర్షక బుట్టలు వాడాలని, జీవ నియంత్రణ పద్ధతులు పాటించి నివారించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మురళీనాయక్‌కు మంత్రిపదవి రావాలని పూజలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌కు మంత్రి పదవి రావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు ఆకాంక్షించారు. గురువారం స్థానిక ముత్యాలమ్మ గుడిలో 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శంతన్ రామరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ రాములు నాయక్, సోమారపు వీరస్వామి, సిరిపురం వీరు, బంజెర వెంకట్ రెడ్డి, గోనె శ్యామ్, నరేష్‌రెడ్డి, కోలా సత్యం, కొండి సాయికిరణ్ నేత, ఆల్వాల లాలయ్య, మల్లేష్, గుంజె హన్మంతు, గుగులోత్ చెక్రు, నారాయణ్ సింగ్‌తో పాటు ఎమ్మెల్యే మురళీ నాయక్ అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ- చిట్యాల



జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీఈవో ఆఫీస్‌లో డీసీఈబీ సెక్రటరీ మండల కేంద్రానికి చెందిన శనిగరకు మొగిలి, శనిగరపు భద్రయ్య(టీచర్) తల్లి మృతిచెందగా గురువారం ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ టీపీసీసీ సభ్యులు దొబ్బెట రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్‌గౌడ్, యూత్ నాయకులు బొమ్మ కిరణ్ చిలు ముల మొగిలి, క్యాతం మార్కండేయ, అరగొండ రాజయ్య, భూపాలపల్లి జిల్లా ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు బండారు రాజు, తదితరులు పాల్గొన్నారు.

శివాలయానికి విరాళం అందజేత

నవతెలంగాణ-చిట్యాల



శివాలయానికి ఒక లక్ష 16 వేల రూపాయలు విరాళం శివాలయ కమిటీ అధ్యక్షులు కసిరెడ్డి రత్నాకర్‌రెడ్డికి అందజేసి నవాబుపేట గ్రామానికి చెందిన కాల్వ సుగుణమ్మ కుమారులు రమేష్ రెడ్డి, సురేష్ రెడ్డి భక్తి భా వాన్ని చాటుకున్నారు. గురువారం కమిటీ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి మా ట్లాడుతూ శివాలయం పూర్తి అయ్యేసరికి సుమారు 80 లక్షల రూపాయల ఖర్చవుతుందని అన్నారు. భక్తి భావం గలవారు సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ అధ్యక్షులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మోతుకూరి నరేష్, ప్రధాన కార్యదర్శి సర్వ శరత్, కోశాధికారి మందల రాఘవరెడ్డి, కమిటీ సభ్యులు కొక్కుల సారంగం, తీగల నాగరాజు, తిప్పణవేణి రవి, బొమ్మ శంకర్, అనగాని రాజయ్య, మోతు కూరి రాజు, కాల్వ సమ్మిరెడ్డి, కసిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి, చెక్క నర్సయ్య, ప్రధాన అర్చకులు రఘునందన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సెర్ప్ లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

సెర్ప్ లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కార్యదర్శి లోకేష్‌కుమార్ తెలి పారు. గురువారం హైదరాబాద్ నుం చి సెర్ప్ సీఈఓ డి దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఐకెపిలకు పెండింగ్ కమీషన్ బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్వయంగా సహా యక మహిళా సంఘాలకు ప్రైవేటు ఆర్డర్లు సైతం స్టిచింగ్ చేపట్టాలని సూ చించారు. నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలుకు ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని తెలిపారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపీ లకు కేటాయించాలని తెలిపారు. నూతన కేంద్రాలు ఏర్పాటు సైతం మహిళా సంఘాలకు కేటాయించాలని తెలిపారు. తేమ శాతం కొలిచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వ హణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. ప్రతి ప్రభు త్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూ నిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని తెలిపారు. విద్యా ర్థులకు యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కా వాలని అన్నారు. తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు.

చర్యలు తీసుకోవాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లా డుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్‌లో మహిళా సం ఘాలకు కొనుగోలు కేంద్రాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన కమీషన్ పౌర సరఫరాలశాఖ వద్ద పెండింగ్ ఉన్న వివరాలు అందచేయాలని సంబంధిత అదికారులను అన్నారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉందని త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దివ్యాంగులను నిర్ధారించేం దుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీఓ నరేష్, ప్రధాన ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ నవీన్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాములు, డీఈఓ రాజేందర్ పాల్గొన్నారు.

'సెర్ఫ్ లక్ష్యాల సాధనకు చర్యలు'

నవతెలంగాణ-ములుగు



సెర్ప్ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదిటమైన చర్యలు తీసు కోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గు రువారం సెర్ప్ కార్యక్రమాలపై సెర్ప్ సీఈఓ డి దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ములుగు జిల్లా నుం చి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావుతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌హాల్ నుంచి పాల్గొన్నారు. రా ష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కార్యదర్శి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్ డబ్ల్యుఎస్ ఎస్‌సి మల్లేశం, డీఎం సివిల్ సప్లై రాంపతి, అడిషనల్ డీఆర్‌డీఓ బాలస్వామి, డీఈఓ పాణిని, డీడీ పోచం, డీడబ్ల్యుఓ శిరీష, ఆర్ఎంఓలు డాక్టర్ నరేష్, డాక్టర్ సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'విశ్వదీప్తి'లో ముందస్తు రంజాన్ వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ముస్లిం సోదరి,సోదరుల పవిత్ర రంజాన్ పండుగ వేడుకలు పురస్కరించుకుని మండలంలోని కొయ్యూర్ గ్రామపరిదిలోని విశ్వదీప్తి ప్రయివేటు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ముందస్తుగా రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లుగా పాఠశాల కరస్పాం డెంట్ ఎంకె సదర్శనన్, వైస్ ప్రిన్స్ పాల్ మెర్సి వర్గీస్ తెలిపారు. విద్యార్థులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పం డుగన్నారు.పవిత్ర రంజాన్ పండుగపై విద్యార్థులకు వివరించారు. అనం తరం చిన్నారులకు స్వీట్స్, పండ్లు, ఎమ్యా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



2025-26కు గాను తైబజార్ వేలం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం తైబజార్ (అంగడి) వేలం నిర్వహించారు. షాపింగ్ కాంప్లెక్స్ 2025-2026 సంవత్సరానికి గాను వేలం నిర్వహించగా రూ.266310 ఉండగా ఇందులో తుపాకుల రామయ్య, నాగుల ధర్మయ్య, గడ్డం నగేష్ వేలంలో పాల్గొన్నారు. గడ్డం నగేష్ రూ.301000కు గాను కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీ ఆఫీసర్ ఏ ప్రసాద్,పంచాయతీ కార్యదర్శి సిహెచ్. కల్పన, గ్రామప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



పేద ముస్లింలకు చీరలు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

రంజాన్ మాసం సందర్భంగా మహదేవపూర్ గ్రామపంచాయతీ పరిధిలో పేద ముస్లింలకు గురువారం మహదేవపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గుడాల రమణయ్య జ్ఞాపకార్థం చీరలు పంపిణీ చేశారు. మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, ప్రజా సేవకులు, గుడాల కనక లక్ష్మీ పాల్గొన్నారు. మాజీ జెడ్పీటీసీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ మాసం సందర్భంగా నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

కార్పొరేట్ సెలూన్లను నిషేధించాలి

నాయీబ్రాహ్మణ సంఘం నిరాహార దీక్ష

నవతెలంగాణ-భూపాలపల్లి



కార్పొరేట్ సెలూన్లను నిషేధించాలని నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు నిరాహార దీక్ష చేపట్టారు. గురువారం జిల్లా కేంద్రంలో మంజూరునగర్ లో పింక్ బ్లాస్ బ్యూటీ పార్లర్ అనే ఒక కార్పొరేట్ సెలూన్, పార్లర్ ప్రారం భోత్స వానికి సిద్ధమవుతుందనే తరుణంలో కార్పొరేట్ సెలూన్ వ్యవస్థను వ్యతిరేకిస్తూ కాకతీయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ అధ్యక్షుడు పందిళ్ల రమేష్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించి నిరసన దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పందిళ్ల రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజశేఖర్ జిల్లా గౌరవ సలహాదారులు కురిమిళ్ల శ్రీనివాస్, మాట్లాడుతూ.. అనాధిగా వస్తున్న తమ కులవృత్తిని ఆధారంగా చేసుకుని జీవనాన్ని సాగిస్తూ ఉన్నామని అన్నారు. ఇప్పుడు వివిధ బ్రాంచెస్ , కార్పొరేట్ సెలూన్ పార్లర్‌ల పేర్లతో ఇష్టానుసారంగా షాపులు పెడుతూ తమ కడుపు కొట్టడం సరి కాదన్నారు. కార్పొరేట్ సెలూన్లను వెంటనే తొలగించకుంటే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. అవసరమైతే నిరసన దీక్షలకైనా ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధపడి ఉన్నామన్నారు. కాగా నిరాహార దీక్షకు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీందర్, తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు కవుటం రవి పటేల్, బీసీ సంఘం నాయకులు భీమనాథుని సత్యనారాయణ ' పైడిపల్లి రమేష్, రజక సంఘం నాయకులు శోభన్ బాబు, ముంజంపల్లి మురళీధర్, బిజెపి టౌన్ అధ్యక్షులు గీస సంపత్, బీఆర్ఎస్ మాజీ వైస్ చైర్మన్ హరీష్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయగిరి సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజశేఖర్, జిల్లా నాయకులు దుబ్బాక సంపత్, మండల అధ్యక్షులు మంతెన భూమన్న, సీనియర్ నాయకులు వంగపల్లి సుదర్శన్, తంగళ్ళపల్లి జ్ఞానేందర్, మురహర శంకర్ చెన్న సంపత్, లతోపాటు జిల్లాలోని నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు

కోరం లేక పెసా గ్రామసభ వాయిదా





నవ తెలంగాణ మంగపేట

మండలంలోని చుంచుపల్లిలో ఇసుక ర్యాంపు నిర్వాహణ కోసం గురువారం నిర్వహించిన పెసా గ్రామ సభ వాయిదాపడింది. చుంచుపల్లి గ్రామంలోని రిజిస్టర్డ్ ఇసుక లేబర్ కాంట్రాక్టర్ సొసైటీలలో ఇసుక రీచ్ నిర్వహణ కోసం సొసైటీని గుర్తించడం కోసం చుంచుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెసా గ్రామ సభకు ఏటూరునాగారం ఐటీడీఏ పెసా కో ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజ్, మంగపేట తహశీల్దార్ తోట రవీందర్, ఎంపీడీఓ భద్రు నాయక్, ఎంపీఓ ఎం.మమత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. చుంచుపల్లి గ్రామంలో మొత్తం 621మంది గిరిజన ఓటర్లు ఉండగా గురువారం నిర్వహించిన పెసా గ్రామ సభకు 63 మంది మాత్రమే హాజరయినట్లు చుంచుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.రాజేష్ కుమార్ తెలిపారు. దీంతో కోరం లేకపోవడంతో నిభందనల ప్రకారం గ్రామ సభను వాయిదా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. చుంచుపల్లిలో పెసా గ్రామ సభ సందర్భంగా ఎలాంటి గొడవలు, ఆందోళనలు జరగకుండా పోలీసులు తగిన బందోబస్తు నిర్వహించారు.

పెండింగ్ బిల్లులు ఇప్పించాలని వినతి

టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో సొసైటీల ద్వారా విక్రయించిన ఇసుక బిల్లులు నేటి వరకు పెండింగ్లోనే ఉన్నాయని తక్షణం ఆ డబ్బులను ఇప్పించాలని కోరుతూ గురువారం చెంచులక్ష్మి 1,3,4 నెంబరు నరసింహస్వామి 5 నెంబర్ లకు చెందిన సొసైటీల సభ్యులు ఆదివాసి సంఘం నాయకుడు పోలబోయిన ఆదినారాయణ ఆధ్వర్యంలో తాసిల్దార్ తోట రవీందర్ ఎంపీడీవో బద్రులకు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు సొసైటీలకు మొత్తం ఒక కోటి 60 లక్షల రూపాయలు ప్రభుత్వం బకాయి ఉన్నట్లు తెలిపారు. ఇసుక సొసైటీ ల మీద ఆధారపడి జీవిస్తున్న తమకు అంత పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు చెల్లించకపోవడంతో ఉపాధి మగ్యంగా మారిందని ఇసుక క్వారీలు నడిపిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయి ఉన్న మొత్తం నిధులను తక్షణం మంజూరు చేసి లబ్దిదారులకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

ఎంపీడీవో అడ్డూరి రాజు

నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

మండుతున్న ఎండల నేపథ్యంలో గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో అడ్డూరి రాజు అన్నారు. కాటారం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో లీకేజీల సమస్య ఎక్కడ ఉన్న గ్రామ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక నివ్వాలని తద్వారా పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ ద్వారా పరిశీలన చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎల్‌వన్, ఎల్‌టు, ఎల్ త్రీ జాబితాలో గల అర్హులైన లబ్ధిదారుల జాబితాలో ఎల్‌వన్‌లో గల పేర్లను మరొకసారి పరిశీలన చేయాలని అన్నారు. ఉద్యోగులు ఆర్‌సిసి బిల్డింగ్ గల పేర్లు ఉంటే తొలగించాలని, అర్హులైన వ్యక్తులను ఎలవన్ జాబితాలోకి చేర్చాలని ఆదేశించారు. గ్రామాలలో క్రమబద్ధీకరణ భూముల కోసం ప్రభుత్వం నిర్దేశించిన రుసుములో ఈనెల 31వ తేదీ గడువు లోపు చెల్లిస్తే రుసుము 20 శాతం సబ్సిడీగా ఉంటుందని అన్నారు.లబ్దిదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ నాగరాజు, ఎంపీఓ వీరస్వామి, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ ఈ రాజశేఖర్, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆఫీసర్‌ను భర్తీ చేయాలి

బి బార్ అసోసియేషన్ తొర్రూరు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరులో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నియామకం జరపాలని ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్ రవీంద్ర శర్మకు తొరూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గురువారం ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్ రవీంద్ర శర్మ తొర్రూరు కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా వారు అందజేసిన వినతి పత్రంలో తొర్రూరు కోర్టులో ఇతర సౌకర్యాల కల్పనకై చొరవ చూ పాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత తో కలిసి విన్నవించడం జరిగిందనిబార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఘనపురం రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్కే ఘణపురం, ట్రెసరర్ తోనుకునూరి సైదులు, న్యాయవాదులు మైలపాక అశోక్,గంపల ప్రవీణ్, కుమార్ లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని కాటాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగరపు చిరంజీవి, రోమన్ తల్లి రాజ్యలక్ష్మి మృతి చెందగా గురువారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) చైర్మన్ పులి సంపత్ గౌడ్, మండల గౌరవ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వచ్చి పరామర్శించి అండగా ఉంటామన్నారు. సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, మండల గౌరవ అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కళ్యాణి , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న, మాజీ సర్పంచ్ మంకిడి నరసింహ స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడి సతీష్, ముక్తి రామస్వామి, పల్నాటి సత్యం, పాలకుర్తి మధు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని కాటాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో శనిగరపు చిరంజీవి, రోమన్ తల్లి రాజ్యలక్ష్మి మృతిచెందగా. గురువారం ఆమె దశదినకర్మకు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబుల ఆదేశాల మేరకు పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దిడ్డి మోహన్ రావు హాజరై బాధిత కుటుంబాన్ని పరామ ర్శించారు. బీఆర్ఎస్ నాయకులు పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇందారపులాలయ, మాజీ ఎంపీటీసీ దానక నర్సింగరావు, సాయిరి లక్ష్మి నర్సు, శేషగిరి, అర్రేం క ష?, వట్టం శోభన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన మంతెన ఎర్ర సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించి, 50 కేజీల బియ్యం అందజేశారు. సహకార సంఘం మాజీ చైర్మన్ సాంబయ్య, మాజీ సర్పంచ్ సునీల్, సింగిల్ విండో డైరెక్టర్లు సిద్ది రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు, నాయకులు బండారి చంద్రయ్య, పాక రాజేందర్ పోషాలు, ఓదెలు, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోకిల సారయ్య, దుర్గాప్రసాద్, మధు, శ్రీనివాస్, సల్లూరి సమ్మయ్య, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



అధికలోడ్ నివారణకు

అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు

ఎన్పీడీసీఎల్ ములుగు ఏడిఈ వేణుగోపాల్

నవతెలంగాణ - ములుగు



రైతుల వ్యవసాయ పంపుసెట్లకు అధికలోడును తగ్గించేందుకే అదనపు ట్రాన్స్ఫారేం ల బిగుస్తున్నామని ఎన్పీడీసీఎల్ ములుగు ఏడిఈ వేణుగోపాల్ తెలిపారు. విద్యుత్తు పొలం బాటలో భాగంగా గురువారం అధిక లోడు తో ఉన్న 63 కెవిఏ విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ స్తానంలో 100 కెవిఏ ట్రాన్స్ ఫార్మ ర్‌ను బిగించారు. ఏడిఈ వేణుగోపాల్ మాట్లాడుతూ బండారుపల్లి గ్రామ శివారు రైతులతో విద్యుత్తు అధికారులు కెపాసిటర్ బిగించడం వలన కలిగే లాభాలు, ఎలక్ట్రికల్ పరికరాలకు ఎర్తింగ్ పద్ధతులను అందించడం వలన రక్షణ పొందడం గురించి, ఇంటిలోని విద్యుత్తు పరికరాలను తడి చేతుల తోని ముట్టుకోవద్దని సూచించారు. ఛార్జింగ్ పెడుతూ ఫోన్ మాట్లాడడం వలన కలిగే ప్రమాదాలు, వ్యవసాయ బోరు వద్ద ఆటో స్టార్టర్ల వలన కలిగే దుష్ప్రభావాలు, తదితర అంశాల గురించి వివరించారు. ములుగు మండ లంలో విద్యుత్తు శాఖ వేసవి ప్రణాళికలో భాగంగా లో ఓల్టేజ్ సమస్యను ఎదుర్కోవడానికి తగిన ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు ఏఈ బానోత్ రవి తెలిపారు. ములుగు సెక్షన్ పరిధిలో బండారుపల్లి గ్రామంలో 100 కెవిఎ , రంగారావ్‌పల్లిలో 63కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు బిగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ వేణుగోపాల్, ఏఈ బానోత్ రవి, లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి, విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరిపై చర్యలు తీసుకోవాలి

తహసీల్దార్ గిరిబాబు

నవతెలంగాణ - ములుగు (వెంకటాపూర్)

వెంకటాపూర్ మండలానికి చెందిన అక్రిడేషన్ లేని ఓ నకిలీ జర్నలిస్ట్ కొద్దీ రోజులుగా 20 ఎకరాల ప్రభుత్వ భూమిని పట్టా చేయాలని రెవెన్యూ అధికారులను వేధింపులకు గురిచేస్తున్నాడని, అతని వేధింపులు భరించలేక పోతున్నామని, తగు చర్యలు తీసుకోవాలని వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు గురువారం ఆరోపించారు. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. ఆ భూమిని సదరు విలేఖరి తన భూమి అంటూ పట్టా చేయాలని ఒత్తిడికి గురిచేస్తున్నాడని అన్నారు. భూమి వద్దకు వెళ్లి సర్వే చేపట్టగా అది ప్రభుత్వ భూమి అని తేలిందన్నారు. తాము పట్టా చేయలేమని చెప్పినందుకు కొద్దీ రోజులు గా సదరు రిపోర్టర్ తమ కార్యాలయానికి వచ్చి ఇబ్బంది పెడుతూ మా విధులకు ఆటంకం కలిగిస్తున్నాడని ఆరోపించారు. మార్చి 26 వ తేదీన రెవిన్యూ అధికారులపై తప్పుడు కథనం ప్రచురించాడని, తప్పని పరిస్థితి లో ఆధారాలతో రెవెన్యూ అధికారులు వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తహసీల్దార్ తెలిపారు.

ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు వసతులు కల్పించాలని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న అన్నారు. మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఉపాధి హామీ పని కల్పించాలి అని అన్నారు. ప్రభుత్వాలు ఉపాధి హామీ నిధులను తగ్గిస్తూ పథకాన్ని రద్దు చేసే కుట్ర చేస్తుందన్నారు. కూలీలకు కనీస వేతనం కింద రూ.600 పని ప్రదేశంలో తాగునీరు మెడికల్ కిట్ నీడ వసతి ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి గ్రూపుకు ఒక మేట్ ని ఏర్పాటు చేయాలని, జాబ్ కార్డు లేని ప్రతి ఒక్కరికి తక్షణమే కార్డులు మంజూరు చేయాలని, కనీస ఉపాధి హామీ రోజులను వంద నుండి 200 రోజులకి పెంచాలని, తదితర వారి డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు తండా అశోకు, అబ్బాస్, తండా లింగయ్య, అంజయ్య, సప్న, మమత, పద్మ, రమ , మనోహర తదితరులు పాల్గొన్నారు...

చిటారు కొమ్మన మిఠాయి పొట్లంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన : ఎంసీపీఐ(యూ)

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

చిటారు కొమ్మన మిఠాయి పొట్లం మాదిరిగా రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని ఎంసీపీఐ(యూ) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్రం విలేజ్ లో కందుకూరి రమేష్ ఆధ్వర్యంలో గురు వారం నిర్వహించిన గ్రామ పార్టీ సమావేశానికి పానుగంటి నర్సయ్య హాజరై మాట్లాడారు. వృద్ధాప్య పింఛన్లను రూ.4వేలకు చేస్తామని, కళ్యాణ లక్ష్మి పథ కంలో తులం బంగారం ఇస్తామని, విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని, అర్హులైన అందరికీ ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, 2 లక్షలకు పైగా ఉన్న రుణాలను కూడా మాఫీ చేస్తామని హామీనిచ్చి నేడు విస్మరించా రన్నారు. రాష్ట్రంలో బడ్జెట్ లేదనే కారణాలు చూపుతూ ఈ హామీలను అ మలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని, క్వింటాకు రూ.25 వేల చొప్పున ప్రభుత్వమే మిర్చి ఖరీదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పార్టీ నుంచి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంసీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి, ఉల్లి ప్రతాప్, కీర్తి సదానందం, ఎండి మహబూబ్, ఉల్లి రాజేశ్వర రావు, లింభానాయక్, మంగ కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

స్నేహితురాలు కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-చిన్నగూడురు

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన వనపర్తి నాగమణి మండలంలోని విస్సంపల్లి గ్రామంలో క్యాన్సర్ వ్యాధితో కొద్ది రోజుల క్రితం మతి చెందింది. విషయం తెలుసుకున్న 1995-96 పదవ తరగతికి చెందిన మిత్రులంతా కలిసి గాడిపెల్లి కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి రూ.32,500ఆర్థిక సహాయం అందించారు. ఈ ఆర్థిక సహాయం కార్యక్రమంలో స్నేహితులంతా పాల్గొన్నారు.

బయ్యారంలో సూపర్ లగ్జరీ బస్ ఆపాలి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జర్నలిస్టుల వినతి

నవతెలంగాణ-బయ్యారం

గోదావరి ఖని నుంచి భద్రాచలం వెళ్లే సూపర్ లగ్జరీ బస్ ను బయ్యారంలో ఆపాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను గురువారం బయ్యా రంకు చెందిన జర్నలిస్ట్ లు చిక్కుల శ్రీనివాస్, గొట్టి ముక్కల చంద్ర శేఖర్, భద్రాచలంకు చెందిన జర్నలిస్ట్ సవీన్ లు కలిసి వినతి పత్రం అంద జేశారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి సూపర్ లగ్జరీ బస్ ఆపాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు వారు తెలిపారు.

జనగామలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడార్, మినీ టెక్స్ టైల్ పార్క్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, సాఫ్ట్ వేర్ కంపెనీలు నెలకొల్పాలని మాదిగ మేధావుల ఫోరం జిల్లా కో-ఆర్డినేటర్ యాసారపు కరుణాకర్ గురువారం కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కర్ణాకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని చెప్పి జిల్లా ప్రజలను నిరుద్యోగులను, విద్యార్థులను మోసం చేస్తున్నాయని, ఇప్పటికి అయినా వెంటనే హన్మకొండ హైదరాబాద్ మధ్యలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసి ఇక్కడి నిరుద్యోగుల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొంగల్ల కుమార్, మేకల సమ్మయ్య, మొహమ్మద్ అబ్దుల్ గఫార్, జేరిపోతుల రఘు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల శేఖర్**

నవతెలంగాణ-నర్మెట్ట



నర్మెట మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని స్థానిక తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా చేసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం స్థానిక తహసిల్దార్ రామాంజనేయ చారి గారికి అందజేయడం జరిగిందిలిఅనంతరం సిపిఎం మండల కార్యదర్శి ప్రజ్ఞాపురం నరసింహులు అధ్యక్షతన ధర్నా ఉద్దేశించి బోట్ల శేఖర్ హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా 16 నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదనిలి. లిఅర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వకపోవడం. కొత్త పెన్షన్లు. ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం వల్ల ఒకే కుటుంబంలో ముగ్గురు కాపురాలు చేసే పరిస్థితి ఏర్పడిందని వారన్నారు.రైతులకు రుణమాఫీ పూర్తిగా కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. స్థానిక సమస్యలైనటువంటి డ్రైనేజీ వ్యవస్థ. వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బంది ఏర్పడిందని.రైతుల వరి పొలాలు ఎండిపోయాయని ఎండిన పంట పొలాలకు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పి రాజు బి నాగరాజు పి సిద్దులు పి పర్వతాలు శ్రీను సుధాకర్ మల్లయ్య కొమురయ్య కే అనిత కే సావిత్రి కే కళావతి కొమురయ్య నరేష్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ రంగస్థల దినోత్సవం

నవతెలంగాణ-లింగాలఘణపురం



నెల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యములో నెల్లుట్ల లక్ష్మారావు అనసూయమ్మ కళాపీఠం లో ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ రావు ఆధ్యక్షతన నేటి ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని గురువారం ఘనంగా కనులపడువగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ ప్రత్యేక సమావేశంలో పముఖ సంగీత విద్వాంసులు సురభి నాటక సంస్థ అధిపతి కొండల్ రావు సుకన్యదంపతుల , ప్రముఖ నర్తకీమణి సురభి హారిక - సుప్రసిద్ధ నటుడు సురభీ కార్తీక్ దంపతులకు , విజయవాడ సంగీత గురువర్య సర్వశ్రీ రామ స్వామి, జిల్లా నాట్యక కళామండలి కన్వీనర్ నన్నుర్ల వైకుంఠం , కళాపీఠం పక్షాన సాదరంగ సత్కరించారు.

ఈ కార్యక్రమంలో వర్ధమాన నటుడు పన్నీరు రాజు, నటులు వెంకటేశ్వర్లు, శేషగిరీ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

1026 సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి మండలం లో బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి ద్వారా 2024 ఏప్రిల్ నుండి 2025 జనవరి వరకు 1026 స్వయం సహాయక సంఘాలు తీసుకున్న రుణాలకు ప్రభుత్వం కోటి 60 లక్షల 48 వేలు తిరిగి చెల్లించిందని ఏపీఎం పిట్టల నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నరేందర్ మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి ద్వారా తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా చెల్లించిన స్వయం సహాయక సంఘాలకు మాత్రమే ప్రభుత్వం అందించే వడ్డీ చెందుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు రుణాలపై చెల్లించిన వడ్డీలు ప్రభుత్వం తిరిగి చెల్లించడంతో స్వయం సహాయక సంఘాల్లోనే సభ్యులు ఆర్థికంగా అభివద్ధి చెందేందుకు దోహదపడుతుందని అన్నారు. మహిళలను ఆర్థికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వడ్డీ లేని రుణాలు దోహదపడతాయని అన్నారు. స్వయం సహాయక సంఘాలు చెల్లించిన రుణాల వడ్డీలు స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు. వడ్డీ లేని రుణాలు తీసుకున్న మహిళలు క్రమం తప్పకుండా రుణాలను చెల్లించి లబ్ధి పొందాలని సూచించారు.

బాల్య స్నేహితుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని జానకిపురంకు చెందిన గడ్డం అక్కయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందగా చిన్ననాటి బాల్య మిత్రులు, పదవ తరగతి 1993 94 బ్యాచ్ కి చెందిన మిత్రుల సహకారంతో రూ.10,500లు ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏదునూరి మదార్, బాల్య మిత్రులు గూడూరు, షాపల్లి, గోపాలపురం, తిరుమలగిరి, ఈరవెన్ను నుండి పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సెర్ప్ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు కషి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ రాష్ట్ర కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్ అన్నారు. గురువారం సెర్ప్ సీఈఓ డి.దివ్య దేవరాజన్ తో కలిసి ఆయన సెర్ప్ కార్యక్రమాలపై జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా జిల్లా కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి సీజన్ లో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేసే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్యను గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటును స్వయం సహాయక సంఘాల మహిళలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామగ్రి అందించాలన్నారు. ఈ మేరకు నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల గురించి మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములను గుర్తించాలని అధికారులకు సూచించారు. మహిళలు చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న చిన్న హెూటల్స్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలన్నారు. అందులో మహిళా శక్తి మాల్స్ ఏర్పాటుకు కూడా అవకాశాలు కల్పించాలన్నారు. గ్రామీణ ఉపాధి శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేసిన వెంటనే ఎన్‌ఐఆర్డి నుంచి రూ. 50 లక్షల గ్రాంట్ వస్తుందన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ఎంత మంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ బీమా అమలు అవుతుంది? వంటి వివరాలను పరిశీలించి, సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని, పెట్రోల్ బంక్ ల నిర్వహణకు అవసరమైన స్థలాన్ని గుర్తించాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్డిఓ వసంత, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హాతీరాం, ఎల్డిఎం శ్రీధర్, డీఈఓ రమేష్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఆకాంక్షలను పరిష్కరించాలి

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ సాధన కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గోధుమల కుమారస్వామి కుమారస్వామి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక మండల అధ్యక్షుడు నారగోని సోమన్న గౌడ్ అధ్యక్షతన జరిగిన ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరారు. ఏప్రిల్ 20న పాలకుర్తిలో పాలకుర్తి నియోజకవర్గస్థాయి సదస్సును ఏర్పాటు చేశామని, మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరూ హాజరై సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం మూల ప్రభాకర్ గౌడ్, పులిగిల్ల యాకన్న, సింగ మహేందర్ రాజు, పొలాస సోమన్న, ఎడవల్లి దండయ్య, కత్తుల సుధాకర్, ఆరూరి సోమన్న, సాంస్కృతిక విభాగం బాధ్యులు నక్క లింగన్న యాదవ్, గుగ్గిళ్ళ ఎల్లన్న, గోలి యాదవ్ రెడ్డి, ఆర్తి విజయ్ కుమార్, పుట్ట కుమారస్వామి, కడారి సోమన్న, డాక్టర్ గుగులోతు రాముల నాయక్, వీరమల్ల వేణు, దౌపాటి యాకన్న, కొండోజు వేణు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా ?

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామాల అభివద్ధికి చేసిన పనులకు పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులు చేయడం విడ్డూరంగా ఉందని మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం తలపెట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా పోలీసులు చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు పెద్దతండ బి మాజీ సర్పంచ్ జరుపుల మోజీ బాలునాయక్, టీఎస్ కే తండా మాజీ సర్పంచ్ ధారావత్ బాలు నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దుబ్బ తండా ఎస్సీ మాజీ సర్పంచ్ భూక్య యాకూబ్ నాయక్, అయ్యంగారి పల్లి మాజీ సర్పంచ్ ముస్కు రజిత కరుణాకర్ లు పాల్గొన్నారు.

కళాకారులు రాజకీయంగా రాణించి చట్టసభల్లో అడుగుపెట్టాలి : విష్ణుకిశోర్

నవతెలంగాణ-జనగామ

కళాకారులు రాజకీయాలల్లోను రాణించి చట్టసభలో ప్రజాప్రతినిధులుగా అడుగుపెట్టినప్పుడే సాంస్కృతిక రంగానికి న్యాయం జరుగుతుందని తెలంగాణ ఉద్యమ కళాకారులు,ప్రముఖ సంగీత దర్శకులు విష్ణు కిషోర్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని జూబ్లీ ఫంక్షన్ హాల్ లో గురువారం తెలంగాణ కళాకారుల వేదిక విస్తత స్ధాయి సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జనగామ జిల్లా కవులు కళాకారులకు వేదిక కన్వీనర్ జి. కష్ణ అధ్యక్షత వహించారు. సందర్భంగా విష్ణుకిషోర్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సిద్ధాంతాలు తయారు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ కళా వేదిక రాష్ట్ర వ్యవస్థాపకులు కామల్ల అయిలన్న మాట్లాడుతూ కళాకారుల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ బైరాగి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలలో కళాకారుల వాటా ఎంత అని ప్రశ్నించారు. కల్చరల్ పాలసీ ఉండాలని, స్పోర్ట్స్ కోటా ఉన్నట్టుగానే సాంస్కృతిక రంగానికి కోటా ఉండాలని డిమాండ్ చేశా రు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటాచారి మాట్లాడుతూ కళాకారులకు తగిన గుర్తింపు రావడం లేదని, కళాకారులు ఐక్యంగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి చిలుమోజు సాయికిరణ్, గొలుసులు ఎల్లయ్య, గడ్డం యాదయ్య, కడారి శ్రీను, నల్ల ఆంజనేయులు, నర్సింగ యాదయ్య, దామెర లావణ్య, రమేష్ నాయక్, లగిశెట్టి ప్రభాకర్, అంబాల శ్రీనివాస్ గౌడ్,కొదిరిపాక మ్యాజిక్ ఆనంద్,మసురం రాజేంద్రప్రసాద్, కిరణ్ కుమార్, డి.శ్రీదేవి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘణపురం

చిన్ననాటి మిత్రుని అకాల మరణంతో ఇబ్బందుల్లో ఉన్న బాధిత కుటుంబానికి తోటి విద్యార్థులు గురువారం ఆర్థిక సహాయం అందించారు. మండలంలో మాణిక్యపురం గ్రామానికి చెందిన వడగం భాస్కర్ (45) బతుకుదెరువు కొరకు హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తూ ప్రమాదశాత్తు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తో టి ఎస్ఎస్‌సీ 1994-95 బ్యాచ్ జెడ్పీహెచ్ఎస్ కళ్లెం మిత్రులు అందరు వారి కుటుం బాన్ని కలసి వారిని ఓదార్చి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో కళ్లెం గ్రామ మాజీ సర్పంచ్ మబ్బు మల్లేశం, జహంగీరచారి, సురేష్, పప్పుల రమేష్ నర్సింహాచారి, రాజు, శ్రీనివాస్, శ్రీధర్, భాస్కర్, నాదబ్రహ్మం పాల్గొన్నారు.